بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 23

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

06 జూన్ 2019, 02 షవ్వాల్ 1440, హి.ఖ, 06 ఎహ్సాన్ 1398, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَیۡءٍ فَاِنَّ اللّٰہَ بِہٖ عَلِیۡمٌ ○

**మీకు అత్యంత ప్రీతి కరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించు నంత వరకు పుణ్యము పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని బాగుగా ఎరుగును.**

**(ఆలే ఇమ్రాన్: 93)**

ఇస్రాయీల్ పరంపరకు చెందిన చివరి ఖలీఫా హజ్రత్ మూసా (అ) అవతరించిన తరువాత 14 వ శతాబ్ధంలో రావడం జరిగింది. వారే మసీహ్ నాస్రి(అ). కావున ఈ పోలికతో చూసినచో ఈ సమాజంలో రావలసిన మసీహ్ కూడ 14వ శతాబ్ధంలో రావలసి యుండెను. పైగా సత్య స్వప్నములు తిలకించువారు కూడ ఈ శతాబ్ధమునే మసీహ్ అవతరించునదిగా ప్రకటించినారు. వారిలో ప్రముఖులు హజ్రత్ షా వలి అల్లాహ్ రహ్మతుల్లాహు గారు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అల్లాహ్ తాలా మీకు కూడ అలాంటి లక్షణాలను అనుగ్రహించాలని దుఆ చేయండి. ఎందుకనగా అల్లాహ్ తాలా సహాయ సహకారములు లేకుండా ఎవరు కూడ వినమ్రతతో, విధేయతతో కూడిన జీవితంను కొనసాగించలేరు. కావున మిమ్ములను మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి. ఒకవేళ చిన్న పిల్లల వలే బలహీనతను కల్గి ఉన్నచో భయపడకండి, సహబాల వలె ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ అనే దుఆను పదే పదే యాచించుము. దేవుడు మీకు తన మార్గమును చూపించుటకు రాత్రివేళలో మేల్కొనుము, దుఆలు యాచించుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహబాలు కూడ క్రమ క్రమముగా శిక్షణ పొందినారు. గతంలో వారు ఎలా ఉండేవారు?. వారు ఒక రైతు విత్తుటకు సిద్ధముగా ఉన్న విత్తనాల వలె ఉండేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాగు (వారి సంస్కరణ బాధ్యతలను) చేపట్టినారు. వారి కోసం దుఆలు చేశారు. విత్తానాలు శ్రేష్ఠమైనవి, నేల సారవంతమైనది. అందుకే సాగు చేయడం వలన అద్భుతమైన ఫలములు వచ్చెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నడుచుకున్నట్లుగా వారు కూడ నడుచుకునేవారు. వారు ఇది రాత్రి, అది పగలు అని ఎన్నడు చూడలేదు. కావున మీరు కూడ మనస్ఫూర్తిగా ప్రాయశ్చిత్తం చేసుకోండి. తహజ్జుద్ కొరకు మేల్కొనుము. దుఆలు యాచించుము. మనస్సును చక్కదిద్దుకో, బలహీనతలను విడిచి పెట్టుము. దేవుని ప్రీతికి అనుగుణముగా మీ వాక్కులను, కర్మలను సరిచేసుకొనుము. నా ఈ ఉపదేశమును పాటించువారు, ఆచరణాత్మకముగా దుఆలు చేయువారు, దేవుని ముందు తమ కర్మలతో ఆవేదనను వ్యక్తపర్చు వారిపై తప్పకుండా అల్లాహ్ తాలా అనుగ్రహించును. అతని హృదయంలో మార్పు వచ్చును. దేవుని పట్ల నిరాశ చెందకుము.

బా కరీమాం కారుహా దుష్వారే నేస్త్

మేము ఏమైన దైవజనులము కావాలని కోరుకుంటున్నామా? అని కొందరు అంటూ ఉంటారు. వారు ఏ మాత్రం విలువ కట్టలేక పోయారు ఎంతో విచిత్రము. నిశ్చయముగా మానవుడు దైవాంశ సంభోదితుడిగా మారవలెను. ఒకవేళ అతడు సిరాతే ముస్తఖీమ్ (సన్మార్గాము) పై నడిచినచో దేవుడు కూడ అతని వైపు పరుగెత్తుకుంటూ వచ్చును. చివరికి ఒకచోట వారు కలుసుకుంటారు. అతడు తన వైపు నుండి నెమ్మదిగా అడుగేసినను దేవుడు మాత్రం వేగంగా అడుగులు వేస్తు వచ్చును. కావున ఈ సూక్తి ఈ విషయమును గూర్చియే తెల్పుచున్నది. వల్లజీన జహదూ ఫీనా లనహది యన్నహుం సుబులన (అన్ కబూత్: 70) కావున నేను మీ ముందు ప్రస్తావించిన విషయాలన్నింటిని గుర్తుంచుకొనుము. ఎందుకనగా మోక్షం వీటిపైనే ఆధారపడి యున్నది. దేవుడు మరియు అతని దాసుల పట్ల మీ వ్యవహారములు దైవప్రీతిని పొందునట్లుగా ఉండవలెను. అప్పుడే మీరు వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం (జుమా:4) కు అనుగుణముగా పరిగణించబడుదురు.

ఇస్రాయీల్ మరియు ఇస్మాయీల్ పరంపరలో మసీహ్ అవతరణ:-

పైన పేర్కొనబడినట్లుగా ప్రపంచములో ఇస్రాయీలి, ఇస్మాయీల్ అను రెండు పరంపరలు కొనసాగాలని దేవుని అపారమైన విజ్ఞత ఆశించెను. మొదటి పరంపర హజ్రత్ మూసా(అ) తో ప్రారంభమై హజ్రత్ మసీహ్ తో ముగిసిపోయెను. ఈ పరంపర 14 వందల సంవత్సరాల వరకు కొనసాగింది. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ తరువాత నుండి నేటికి 14 వందల సంవత్సరాలు గడిచినందున ఒక మసీహ్ అవతరణను గూర్చిన సంకేతము గలదు. 14 అనే సంఖ్యకు ఉన్న ప్రత్యేకత ఏమిటనగా మానవుడు 14 సంవత్సరాలకు యవ్వనంలోకి అడుగు పెట్టును. యూదులు అనేక తెగలుగా విడిపోయిన తరువాత, వారి సిద్ధాంతములో భిన్న వ్యతిరేకత ఏర్పడిన తరువాత అనగా కొందరు దైవదూతల అస్థిత్వంను తిరస్కరించిన తరువాత, మరి కొందరు ప్రళయ

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాక! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

దినమును, మరణం తరువాత పునర్జన్మను తిరస్కరించిన తరువాత మసీహ్ అవతరించునను విషయం హ(జ్రత్ మూసా (అ)కు సమాచారం అందించ బడింది. మొత్తానికి రకరకాల దురాచారాలు, సామాజిక దుర్మార్గాలు వ్యాపించినప్పుడు ఒక న్యాయనిర్ణేతగా వారిలో మసీహ్ అవతరించును. అదే విధముగా మీలో కూడ రకరకాల దుర్మార్గములు, దురాచారములు ప్రారంభమైనప్పుడు, ఉలమాలలో కొందరు యూదుల వలే మరి కొందరిపై అవిశ్వాస ఫత్వాలు జారి చేయునట్టి సమయంలో ఈ నిర్జీవ సమాజంలో మసీహ్ కూడ ఒక న్యాయ నిర్ణేతగా అవతరించి పవిత్ర ఖుర్ఆన్ ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం చూపునని మన పరిపూర్ణ మార్గదర్శకుడు కూడ మనకు ముందుగానే భవిష్యవాణి ద్వారా తెలిపినారు. అతడు కూడ మసీహ్ వలే తమ సమాజీకులతోనే బాధింపబడును. అవిశ్వాసుడని తిర్మాణించబడును. ఒకవేళ వారు తమ అజ్ఞానం, అవివేకంతో వారిని దజ్జాల్, కాఫిర్ (మోసగాడు, అవిశ్వాసుడు) అని పిలిచినచో అలాగే పిలువ బడును. ఎందుకనగా అహదీస్‌లలో అవతరించునట్టి మసీహ్ కాఫిర్ మరియు దజ్జాల్ అని పిలువబడునని పేర్కొనడం జరిగింది. కాని వారు మీకు నేర్పించునట్టి సిద్ధాంతములు ఎంతో స్పష్టముగా, ప్రకాశవంతముగా నిరూపించ వలసిన అవసరం లేకుండా యుండును. ఎందుకనగా అతడు ప్రకాశవంతమైన నిదర్శనాలను తన వెంట తెచ్చుకొనును.

మసీహ్ మరణం:–

మొదటి తగాద మసీహ్ మరణంను గూర్చి గలదు. పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు ఎంతో స్పష్టముగా ఈ వియమును బలపర్చుతున్నాయి. యా ఈసా ఇన్ని ముతవఫ్ఫీక వ రాఫిఉక ఇలయ్య (ఆలే ఇమ్రాన్:56). మరల ఫలమ్మ తవప్ఫయితని కుంత అంత ఱ్రఖీబ అలైహిం (మాఇదా: 118) తప్ఫి అనే పదానికి మరోక అర్థం ఉన్నదని సాకులు చెప్పటం చాలా పెద్ద తప్పు. ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు తాలా అనుహు మరియు స్వయముగా పరిపూర్ణ మార్గదర్శకులు ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదానికి అర్థం మరణించడమే అని చెప్పడం జరిగింది. తఫ్ఫి అనే పదం ఎక్కడ ఉచ్చరించబడినను దాని అర్థమును మరణించడం మరియు ఆత్మను వశపర్చుకోవడం అని ఈ ఇరువురు భావించేవారు. పవిత్ర ఖుర్ఆన్ కూడ అన్ని చోట్ల ఈ పదానికిఈ అర్థాన్నే చెప్పడం జరిగింది. ఈ భావాన్ని ఎక్కడ ఖండించలేదు. కావున మసీహ్ నాస్రి మరణించినారని నిరూపించ బడినందున ఈ సమాజం నుండే ఒకరు మసీహ్‌గా రావలసి యుండను. ఈ విషయమును ఇమాముకుం మిన్‌కుం (హదీస్) వివరణాత్మకముగా తెల్పుతుంది. శాస్త్రజ్ఞులు ఎంతో అదృష్టవంతులు. వారు ఈ ఆపదల నుండి రక్షించబడ్డారు. ఎందుకనగా వారు మసీహ్ మరణించాడనే విషయాన్ని బలపర్చుతున్నారు. ఏ స్థాయి వరకు తిరస్కరించగలరో ఆ స్థాయి వరకు మసీహ్ మౌవూద్‌ను స్వీకరించ ప్రస్థావన గలదు. అంతేగాకుండా పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు కూడ రాబోవు వారికి నిదర్శనముగా గలవు. కావున మసీహ్ అవతరించును అను విషయమును వివేకవంతులు తిరస్కరించ లేరు.

నేటి కాలంతో మసీహ్ ఎలాంటి అనుబంధము గలదు?:–

నేటి కాలంతో మసీహ్‌కి ఎలాంటి అనుబంధము గలరు అని ప్రశ్నించే హక్కు తప్పకుండా కొందరికి ఉంటుంది. పవిత్ర ఖుర్ఆన్ ఇస్రాయీల్ మరియు ఇస్మాయీల్ పరంపరలో ఖిలాఫత్ వ్యవస్థను పోల్చి చూపుతూ ఎంతో స్పష్టమైన సంకేతములను చూపించింది. ఈ విషయము వ దల్లాహు ల్లజీన ఆమనూ మిన్‌కుం వ అమిలు స్సాలిహాతి లయస్తఖ్లి ఫన్నహుం ఫిల్ అరజి కమస్తఖ్లఫ ల్లజీన మిన్ ఖబ్లిహిం (అన్నూర్: 56) ఇస్రాయీల్ పరంపరకు చెందిన చివరి ఖలీఫా హ(జ్రత్ మూసా (అ) అవతరించిన తరువాత 14 వ శతాబ్దంలో రావడం జరిగింది. వారే మసీహ్ నాస్రి(అ). కావున ఈ పోలికతో చూసినచో ఈ సమాజంలో రావలసిన మసీహ్ కూడ 14వ శతాబ్ధంలో రావలసి యుండెను. పైగా సత్య స్వప్నములు తిలకించువారు కూడ ఈ శతాబ్ధమునే మసీహ్ అవతరించునదిగా ప్రకటించినారు. వారిలో ప్రముఖులు హ(జ్రత్ షా వలి అల్లాహ్ రహ్మహుల్లాహు గారు. హదీస్ పర్యవేక్షకులు కూడ చిన్న చిన్న సంకేతములన్నియు పూర్తి అయినవని, పెద్ద పెద్ద సంకేతములలో కొంత మేరకు పూర్తి అయినవని కూడ ప్రకటించారు. కాని ఈ విషయంలో వారు కొంత మేరకు తప్పిదములో ఉన్నారు. వాస్తవానికి సంకేతములన్ని ప్రదర్శించ బడినవి. అవతరించబోవు వారిని గూర్చి గల ఒక అద్భుత సంకేతము లేదా చిహ్నమును గూర్చి బుఖారి హదీస్‌లో యక్‌సిరు స్సలీబ వ యక్తులుల్ ఖిన్‌జీర్ (బుఖారి కితాబుల్ అహదీసుల్ అన్బియా, బాబ్ నుజూలే ఈసా అలైహిస్సలాం) అని పేర్కొనబడింది. అనగా మసీహ్ క్రైస్తవ ధర్మం ఆధిపత్యంలో ఉన్న కాలంలో మరియు సిలువను పూజించు సమయంలో అవతరించునని అర్థం. నేటి కాలం ఆ సమయం కాదా?. ఫాద్రిల ద్వారా ప్రజలకు అందిన సందేశం గతంలో ఆదమ్ (అ) నుండి నేటి వరకు మరొకరి కాలంలో అందినట్లు ఎక్కడైనా ఉదాహరణను చూపగలరా?. ప్రతి దేశంలో ఐక్యతకు బీటలు పడ్డాయి. ముస్లిం వంశీయులలో ప్రతి కుంటుంబము నుండి ఒక్కరు లేదా ఇద్దరు వారి చేతికి చిక్కకుండా తప్పించుకున్న వారు లేరు. కావున సిలువను పూజించు వారి ధర్మము ఆధిపత్యం వహించు కాలమే అవతరించువారి సమయం. ఇంతకు మించిన ఆధిక్యత ఏమి కావాలి. కౄరుల వలే ఎంత దారుణంగా ఇస్లాంపై వారు దాడులు చేయుచున్నారు. వీరి వర్గీయులలో ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నీచమైన పదాలతో దారుణంగా దూషించకుండా ఎవరైన ఉన్నారా?. ఒకవేళ రావలసిన వారు ఇప్పుడు రానిచో చివరికి ఒక వంద సంవత్సరాలకైనా రావచ్చును కదా. ఎందుకనగా అది ముజద్దిద్‌ల కాలము. వారు శతబ్ధాపు ఆరంభములోనే అవతరించెదరు. అలాంటప్పుడు రోజు రోజుకు అధిక్యతను సాధిస్తున్నటువంటి ఈ క్రైస్తవ ధర్మమును మరో వంద సంవత్సరాల వరకు ఎదురించగల సామర్థ్యం ముసల్మానులకు గలదా!. వారి ఆధిక్యత ఆధిపత్యం వరకు చేరుకుంది. కావున అవతరించవలసిన వారు అవతరించెను. కావున నేడు వారు దజ్జాల్‌ను నిదర్శనాలతో అంతమొందిచెదరు. ఎందుకనగా సాధారణ ప్రజలు, ఇతర కులాల వారు కాకుండా అతని చేతిలో దాంబికుల హతమార్చబడుదురని హదీస్‌లలో పేర్కొనబడి యున్నది. కావున ఆ విధముగానే జరిగింది.

మసీహ్ మౌవూద్ నిదర్శముగా ఆకాశ సంకేతములు:–

అవతరించబోవు వారి సంకేతాలలో ఒక సంకేతమేమనగా వారి కాలంలో రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టును. దేవుని సంకేతాలను అపహాస్యం చేయువారు దేవున్ని అపహాస్యం చేసిన వారగుదురు. వారు ప్రకటణ చేసిన తరువాత సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టడం అనేది మోసపూరితం, కపటం కానిది అని అర్థం. గతంలో ఇలాంటి సూర్య చంద్ర గ్రహణాలు ఎన్నడు వెలుగులోకి రాలేదు. ఇది ఎంతటి గొప్ప నిదర్శనమనగా రాబోవు వారిని గూర్చి ప్రపంచము మొత్తానికి చాటి చెప్పుటకు అల్లాహ్‌తాలా సూచించు గొప్ప నిదర్శనము. అరబ్ ప్రజలు కూడ ఈ సంకేతమును చూసి తమ అభిప్రాయం మేరకు ఈ సంకేతము సరైనదని నిర్ధారించినారు. మన ప్రకటణలు, ప్రచురణలు చేరుకోని ప్రాంతాలన్నింటి వరకు కూడ ఈ సూర్య చంద్ర గ్రహణాలు అవతరించబోవు వారి కాలమును ప్రకటించెను. ఇది మానవ కల్పిత రహితమైన దేవుని సంకేతము. ఎలాంటి తత్వవేత్తలైన కూడ వారు ఒక్కసారి ఆలోచించినచో నిర్ణయిత సంకేతము పూర్తి అయినప్పుడు నిర్ధారించబడిన అవతార పురుషులు కూడ ఎక్కడో ఒక చోట తప్పకుండా అవతరించి యున్నాడని గ్రహించును.

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న మొదటి బ్రది అనుచరుని పేరు హ్రజత్ ఉబైద్(రజి). వీరి పూర్తి పేరు హ్రజత్ ఉబైద్ బిన్ అబూ ఉబైద్ అన్సారి ఔసి (రజి). ఇబ్నే హష్షామ్ ప్రకారం వీరు ఔస్ తెగకు చెందిన బనూ ఉమయ్య వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హ్రజత్ ఉబైద్ (రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి.

యర్మూక్ యుద్ధమును గూర్చిన వివరణ కొంత ఇలా గలదు. హిజ్రి 12-13 వ సం॥లో హ్రజత్ అబూబకర్ రజియల్లాహు అన్హు హజ్ యాత్రను పూర్తి చేసుకొని మదీనాకు చేరుకున్న వెంటనే హిజ్రి 13వ సంవత్సరము ప్రారంభములో ముస్లిం సైన్యంను సిరియావైపు పంపినారు. ఆపై మీరు తప్పులు పాపాలు చేయకుండా జాగ్రతగా ఉండుము. మిమ్ములను మీరు పవిత్రులుగా తీర్చిదిద్దుకొనుము, ఐక్యమత్యముగా పోరాడుము. ఐక్యతకు శ్రీకారం చుట్టుతూ యర్మూక్‌కు చేరుకొనుము. మీలో ఉన్నటు వంటి ప్రతి అమీర్ తమ సైన్యంతో నమాజ్‌ను సలుపును అని ఆదేశించిరి.

యర్మూక్ యుద్ధము తర్వాత ఇస్లామ్ సైనికులు సిరియా మరియు ఎబిసీనియా అంతట చేరి కన్సరీన్, అన్తాకియా, జూమా, సర్‌మేన,తైజీన్, కోరస్, తల్అజార్, జలూక్, రబాన్ మొదలగు ప్రాంతాలను సునాయసంగా వశపరచుకొనిరి.

ఇప్పుడు నేనొక జనాజనుగూర్చి మీ ముందు ప్రస్తావించెదను. జుమా నమాజ్ తరువాత జనాజ నమాజ్‌ను చదువించెదను. ఈ జనాజ గౌ॥ రాజకుమార్తే సబీహ బేగం గారిది. వీరు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి మనుమరాలు. అనగా హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి పెద్ద కూతురు కుమార్తే. మరియు హ్రజత్ మిర్జా రషీద్ అహ్మద్ గారి కుమార్తే. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మనువడు మరియు హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి), హ్రజత్ ఉమ్మే నాసిర్ రజియల్లాహు అనుహా గారి కుమారుడైన రాజకుమారులు మిర్జా అన్వర్ అహ్మద్ గారి శ్రీమతి. 90 సం॥ల వయసులో ఏప్రిల్ 30వ తేదీన తాహిర్ హార్ట్ ఇన్స్టూట్యూట్‌లో మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలహి రాజివూన్. అల్లాహ్ తాలా వారి పిల్లలకు కూడ వారి తల్లి అడుగుజాడలో నడుచుకొను భాగ్యంను ప్రసాధించును గాకా!, జమాఅత్ పట్ల, ఖిలాఫత్ పట్ల ఎల్లప్పుడు అనుబంధముతో ఉండు భాగ్యంను ప్రసాధించును గాకా!. (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 మే 2019 ( 03 హిజ్రత్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ప్రస్తావించనున్న మొదటి బ్రది అనుచరుని పేరు హ్రజత్ ఉబైద్(రజి). వీరి పూర్తి పేరు హ్రజత్ ఉబైద్ బిన్ అబూ ఉబైద్ అన్సారి ఔసి (రజి). ఇబ్నే హష్షామ్ ప్రకారం వీరు ఔస్ తెగకు చెందిన బనూ ఉమయ్య వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హ్రజత్ ఉబైద్ (రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి3, పుట 538-539, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008).( సీరతున్నబియ్యా లి ఇబ్నే హష్షామ్ పుట 465, అల్ అన్సార్ వమన్ మఅహుం , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2001) (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 243, వ మిన్ హుఫా ఇ బని జఫర్ ఉబైద్ బిన్ ఉబై ఉబైద్, దారుల్ అహయాత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1996) ఇంతకు మించి ఈ అనుచరుని గూర్చి మరెలాంటి సమాచారము లభించలేదు.

రెండవ అనుచరులు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ నూమాన్ బిన్ బల్దమహ్(రజి). హ్రజత్ అబ్దుల్లాహ్ తాతా పేరు బల్దమహ్ లేదా బల్జమహ్ అని చెప్పుతారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ నూమాన్ అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ వంశపు బనూ ఖన్నాస్ తెగకు చెందినవారు. (సీరత్ నబియాత్ లి ఇబ్నే హష్షామ్, పుట 471, జికురుల్ అన్సార్ వ మన్ మఅహుం, మిన్ బని ఖన్నాస్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) ( అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 4, పుట 213, అబ్దుల్లాహ్ బిన్ నుమాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005).

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ నుమాన్ (రజి) హ్రజత్ అబూఖతాదహ్‌కు చిన్నాన వరుస సోదరులు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ నుమాన్ (రజి)నకు బదర్, ఉహద్ యుద్ధాలలో పాల్గొను అనుగ్రహము లభించినది.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 293, దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్(రజి). హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్ బనూ జదారహ్ తెగకు చెందినవారు. వీరు(రజి) బదర్ యుద్ధములో పాల్గొనిరి. మరొక కథనములో వీరి తండ్రి గారి పేరు ఉమైర్ కాకుండ ఉబైద్ అని పేర్కొనడం జరిగింది. అదే విధముగా మరి కొందరు వీరి తాత గారి పేరు అద్ది అని పేర్కొనడం జరిగింది. కాని మరి కొందరు మాత్రం హారిస అని పేర్కొన్నారు. ఇబ్నే హష్షామ్ మాత్రం వీరు బనూ జదారహ్‌కు తెగకు చెందినవారని తెల్పినారు. ఇబ్నే ఇస్‌హాఖ్ మాత్రం బనూ హారిస తెగకు చెందిన వారని పేర్కొనడం జరిగింది. (సీరతున్నబియ్యతు లి ఇబ్నే హష్షామ్ పుట 467, అల్ అన్సార్ వమన్ మఅహుం, మిన్ బని జదారహ్,దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, 2001) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట పుట 277, అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్, దారుల్ అహయాతురాస్ అరబి 1996)( అల్ అసాబ ఫిత్తమీజు స్సహాబ లి ఇబ్నే అజర్ ఉస్కలాని సంపుటి 4, పుట 172, అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005). వీరిద్దరు చరిత్రను వ్రాసేవారు.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అమ్రూ బిన్ హారిస్(రజి). హ్రజత్ అమ్రూ బనూ హారిస్ తెగకు చెందినవారు. కొందరు చరిత్రకారులు వీరి పేరు అమ్రూ అని పేర్కొనగా మరి కొందరు చరిత్రకారులు ఆమిర్ అని పేర్కొన్నారు. వీరి ఉర్ఫ్ అబూ నాఫిఅ. హ్రజత్ అమ్రూ (రజి) ఆరంభములోనే మక్కాలో వుండగానే ఇస్లాం స్వీకరించిరి. ద్వితీయ ఎబిసీనియా ప్రస్థానములో వీరు(రజి) కూడ పాల్గొనిరి. బదర్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము వీరికి లభించెను. (సీరత్‌నబవియ్యా లి ఇబ్నే హష్షామ్ పుట 463, బాబ్ మిన్ హజిర్ బదర్ అమనుల్ ముస్లిమీన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).(అల్ ఇస్తియాబ్ ఫి

మఅరుఫతు స్సహాబ లి అబి ఉమర్ సంపుటి 3, పుట 255, అమ్రూ బిన్ హారిస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 197, అమ్రూ బిన్ మారిస్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్(రజి). హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్(రజి) బనూ మాజిన్ తెగకు చెందినవారు. వీరి తండ్రి గారి పేరు కాబ్ బిన్ అమ్రూ కాగా, వీరి తల్లి గారి పేరు రుబాబ బిన్త్ అబ్దుల్లాహ్ . వీరు (రజి) అబూ లైలా మజాని (రజి) సోదరులు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్(రజి)కు తన భార్య జుఫైబ బిన్త్ ఔప్ ద్వారా హారిస్ అను ఒక కుమారుడు జన్మించెను, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్ (రిజ) బదర్ యుద్ధములో పాల్గొనిరి. బదర్ యుద్ధము రోజున యుద్ధములో శత్రువులు వీడిన సామాగ్రిపై ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని పర్యవేక్షకునిగా నియమించిరి. మరికొన్ని సందర్భములలో కూడ వీరికి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఐదవ ధన భాగముపై పర్యవేక్షకులుగా బాధ్యతలు నిర్వహించే అనుగ్రహము లభించినది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్(రజి) బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్ (రజి) గారు మదీనాలో హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 33వ సం॥లో మృతి చెందిరి. వీరి జనాజ నమాజ్ హజ్రత్ ఉస్మాన్ చదివించిరి. వీరి ఉర్ఫ్ అబూహారిస్‌తో పాటు అబూ యహ్యా కూడ చెప్తుంటారు.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖైస్(రజి). హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ (రజి) బనూ నజ్జార్ తెగకు చెందినవారు. వీరి తాతా గారి పేరు చరిత్ర మరియు జీవిన పుస్తకాలలో ఖిలాద్ అని పేర్కొనడం జరిగింది. కాని అత్తబుకాతుల్ కుబ్రాలో మాత్రం వీరి తాతా గారి పేరు ఖల్లాద్ అని పేర్కొనడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ (రజి)కు అబ్దుర్రహ్మాన్ అనే కుమారుడు, ఉమైరహ్ అనే కుమార్తె గలరు. వీరి ఇరువురి తల్లి సుఅద్ బిన్తే ఖైసతా. పైన పేర్కొన్న కుమార్తె గాకుండా ఉమ్మే అవన్ అనే మరో కుమార్తే కూడ వీరికి గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. అబ్దుల్లాహ్ బిన్ ముహమ్మద్ బిన్ ఉమ్మారహ్ అన్సారి కథనము ప్రకారము వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. మరో కథనము ప్రకారము వీరు ఉహద్ యుద్ధములో అమరులు కాలేదు. అన్ని యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో వీరు మృతి చెందిరి.

చరిత్ర పుటల్లో కొన్ని సార్లు విభేదాలు తలెత్తుతాయి. అందుకే నేను ప్రస్తావిస్తాను.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సల్మా బిన్ అస్లం(రజి). హజ్రత్ సల్మా బిన్ అస్లం (రజి) బనూ హారిస బిన్ హారిస తెగకు చెందినవారు. వీరి తండ్రి గారి పేరు అస్లం. మరొక కథనము ప్రకారం వీరి తాతా గారి పేరు హారీష్ కాగా మరి కొన్ని కథనాల ప్రకారం హరీస్ అని పేర్కొనడం జరిగింది. వీరికి అబూ సఅద అనే ఉర్ఫ్ గలదు.

హజ్రత్ సల్మా బిన్ అస్లం (రజి) తల్లి గారి పేరు సుఅద బిన్తె రాఫిఅ. హజ్రత్ సల్మా బిన్ అస్లం (రజి) బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో సాయిబ్ బిన్ ఉబైద్, నూమాన్ బిన్ అమర్‌ను బంధించిరి. హజ్రత్ సల్మా బిన్ అస్లం (రజి) హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో ఫిరాత్ నది ఒడ్డున జరిగిన జిస్ర్ యుద్ధములో అమరులైరీా యుద్దమును గూర్చి పూర్తి వివరములు గత జుమా ప్రసంగంలో తెలుపడం జరిగింది. చాలా పెద్ద యుద్ధం. ముసల్మానులు మరియు ఈరానీయులు ఇరువురు కలసి యుద్ధం చేశారు. జిసర్ వంతెనను అంటారు. నదిపై ఒక వంతెనను నిర్మించడం జరిగింది. ఆ వంతెనకే జిసర్ అని నామకరణ ంచేయడం జరిగింది . ఆ వంతెన సహాయంతోనే ముసల్మానులు ఇతర ప్రాంతాలకు ప్రయాణించి యుద్దం చేసినారు. ఈ యుద్దములో ఈరానీయులు ఎనుగులను కూడ ఉపయోగించారు. మొత్తానికి ఆ యుద్దంలో ఇరుపక్షాల వారికి చాలా పెద్ద నష్టం వాటిల్లింది. ప్రత్యేకించి ముసల్మానులకు చాలా పెద్ద నష్టం వాటిల్లింది. వీరు మృతి చెందినప్పుడు వీరి వయసు 38 సం॥లు అని చెప్తారు. ఇందులో కూడ కొన్ని భేదాభిప్రాయాలు గలవు.

అల్లామా నూరుద్దీన్ హల్బి సుప్రసిద్ధ పుస్తకము సీరత్ హల్బియహ్‌లో బదర్ యుద్ధము సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమల గురించి ఇట్లు ప్రస్తావన గలదు. బదర్ యుద్ధములో హజ్రత్ సల్మా బిన్ అస్లం ఖడ్గము విరిగినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక ఖర్జూరపు కర్రనిచ్చి దీనితో యుద్ధము చేయమని అనిరి. ఫలితముగా ఆ కర్ర హజ్రత్ సల్మా బిన్ అస్లం చేతిలో ఒక పదునైన ఖడ్గముగా పనిచేసింది. అనంతరం కూడ అది వారి వద్దనే వుండిపోయింది.

షరహ్ జర్కాని మరయు దాలాఇలియే నబువ్వత్ లో ఇలా పేర్కొనడం జరిగింది. బదర్ యుద్ధములో హజ్రత్ సల్మా బిన్అస్లం ఖడ్గము విరిగి పోయినందున ఎలాంటి ఆయుధం లేకుండా ఒట్టి చేతులతో నిలబడి యుండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక కర్రనిస్తూ ఈ కర్రతో యుద్ధం చేయమని ఆదేశించిరి. ఫలితముగా ఆ కర్ర వారి చేతిలో ఒక పదునైన ఖడ్గముగా పనిచేసింది. అలా వారు (రజి) ఆ ఖడ్గమును జిసర్ యుద్దము వరకు తమతో పాటు వెంట ఉంచుకునే వారు.

ఇబ్నే సఅద్ ఖందఖ్ యుద్ధమును గూర్చి తెల్పుచూ ఈ విధముగా తెల్పిరి. ఖందఖ్ యుద్ధము రోజున ముఆజిర్‌ల పతాకము హజ్రత్ జైద్ బిన్ హారిస (రజి) వద్ద ఉండెను. అన్సార్‌ల పతాకము హజ్రత్ సఅద్ బిన్ ఉబైదహ్ (రిజ) వద్ద ఉండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సల్మా బిన్ అస్లం (రజి)ను రెండు వందల సైన్యానికి అధిపతిగా నియమించిరి. ఆ పతాకము క్రింది అనేక బృందాలు గలవు. వారిపై సైన్యాధ్యక్షుడిని నియమించడం జరిగింది. ఈ క్రమంలోనే హజ్రత్ సల్మా బిన్ అస్లం(రజి)ను ఆ రెండు వందల సైన్యానికి సైన్యాధిపతిగా నియమించడం జరిగింది. హజ్రత్ జైద్ బిన్ సాబిత్(రజి) మూడు వందల సైన్యానికి అధిపతిగా నియమించి మదీనాకు కాపాలగా ఉండమని, ఆ సమయంలో పెద్ద పెద్దగా తక్బీర్లులు పఠించాలని కూడ ఆదేశించిరో.ందుకు గల కారణం పిల్లలను మరియు ఇతరులను సురక్షితముగా ఉంచిన స్థావరాలపై బనూ ఖురైజ వారు దాడులు చేయవచ్చుననే ముందు జాగ్రత తీసుకోవడం జరిగింది.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని మక్కా అవిశ్వాసులు కుట్ర పన్నిరి. దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి.

అహ్‌జాబ్ యుద్ధము వలన ఎదురైన అవమానము, అపజయము పదే పదే గుర్తుకొచ్చి మక్కా ఖురైషీలకు తీవ్ర ఆగ్రహము కలిగించు చుండెను. ఈ మానసిక వేదనను ఎక్కువగా మక్కా నాయకుడైన అబూసుఫ్యాన్ ఎదుర్కొంటుండెను. అతడు అహ్‌జాబ్ యుద్ధములో ప్రత్యేకంగా అవమానమును ఎదుర్కొనెను. కొంత కాలము వరకు ఈ మానసిక ఆందోళనలో అబూసుఫ్యాన్ మనసులోనే మదనపడెను. కాని తుదకు దానిని అతడు భరించ లేకపోవడంతో ఆ ఆవేదన బహిర్గతమై, అగ్ని జ్వాలల రూపంలో బయటపడడం మొదలయ్యేను. అతడు ఆ బాధను వ్యక్తపర్చడం మొదలు పెట్టెను. వాస్తవానికి అవిశ్వాసులకు శత్రుత్వం ఎక్కువగా ఆం

హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితోనే ఉండెను. అందుకే అబుసుఫ్యాన్‌కు ఒక రోజు మనం బహ్యాముగా ఎన్ని ఎత్తుగడలు వేసినా, ఎన్ని యుద్ధాలు చేసిన ఫలితము మనకు అనుకూలముగా రావడం లేదు, కావున ఎందుకు ఒక రహాస్య పన్నాగం ఎంచుకొని హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చకూడదు? అనే ఆలోచన కల్గినది. పైగా అబుసుఫ్యాన్ ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి ప్రత్యేక రక్షణ ఉండదు అని, కొన్ని సార్లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగానే ఉంటారు, నగరంలోని వీధులలో ఒంటరిగానే అటు ఇటు తిరుగుతూ ఉంటారనే అనే విషయంను కూడ తెలుసుకున్నాడు. మస్జిద్ నబ్విలో ప్రతి రోజు ఐదు పర్యాయములు నమాజ్ సల్పుటకు వస్తుంటారు. ప్రయాణం చేస్తున్నప్పుడు నిర్మొహమాటంగా, పూర్తి స్వేచ్ఛగా ఉంటారు, కావున ఒక కిరాయి హంతకునికి హత్యచేయుటకు ఇంతకన్న మంచి అవకాశం మరేమి కావాలని భావించెను. ఈ ఆలోచన రావడంతోనే అబుసుఫ్యాన్ ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలనే అభి(ప్రయాన్ని రోజు రోజుకు బలపర్చుకుంటునూ ఉన్నాడు. హత్య చేయించాలి అని అబుసుఫ్యాన్ పూర్తిగా నిశ్చయించుకున్న తరువాత ఒక రోజు అవకాశము చూసుకొని అబూసుఫ్యాన్ తాను చెప్పినట్లు నడుచుకొను కొందరు ఖురైష్ నవయువకలతో మదీనాకు వెళ్ళి రహస్యంగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయు యువకుడు మీలో ఎవరైనా వున్నారా? ముహమ్మద్ రక్షణ లేకుండానే మదీనా వీధులలో విహరించుచున్న విషయము మీకు తెలుసా? అని ప్రశ్నించెను. ఆ నవయువకులు ఈ విషయాన్ని విన్న తరువాత అబుసుఫ్యాన్ అభి(ప్రాయమును ఇతరుల వరకు చేరవేసిరి. ఫలితముగా చాలా రోజులు గడవక ముందే ఒక గ్రామీణ నవయువకుడు అబూసుఫ్యాన్ వద్దకు వచ్చి ఇట్లనెను. నేను మీ అభి(ప్రాయమును ఏకీభవిస్తున్నాను. ఎవరో ఒకరు అతడి వరకు ఈ సమాచారాన్ని చేరవేసెను. ఇందుకు నేను సిద్ధముగా యున్నాను. నేనొక ధైర్యవంతుడుని, దృఢవంతుడిని. నేను వేగంగా, త్వరగా దాడి చేయగలను. ఈ పనికి నన్ను నియమించి, నాకు సహాయము చేసినచో నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయు ఉద్దేశముతో వెళ్లుటకు సిద్ధముగా యున్నాను, పైగా నావద్ద ఒక రహస్యమైన భర్చి గలదు. వేటాడే డేగ రెక్కలను పోలి ఉన్నట్లు ఉండును. అనగా చాలా జాగ్రతగా దాచిపెట్టినాను. అలా చాటుగానే దానితో దాడి చేయుదును. అలా నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లంను హతమార్చి పరుగెత్తికెళ్ళి ఏదేని వ్యాపార బృందంలో కలిసిపోవుదును, ఫలితముగా ముసల్మానులు నన్ను పట్టుకోలేక పోవుదురు. పైగా నాకు మదీనా దారులను గురించి చాలా అవగాహన గలదు అని కూడ విన్నవించుకొనెను. అబూసుఫ్యాన్ చాలా ఆనందపడి ఇప్పుడు మాకు కావలసిన వ్యక్తి లభించెనని ఆనందపడెను. అలా అబూసుఫ్యాన్ అతనికి వేగంగా నడిచే ఒక ఒంటను, ప్రయాణ సామాగ్రిని, ఖర్చులను ఇచ్చి ఈ రహస్యము ఎట్టి పరిస్థితులలో కూడ బహిర్గతము కాకూడదని గట్టిగా చెప్పి అతన్ని సాగనంపెను.

అతడు మక్కా నుండి బయలు దేరి పగలు దాచుకొంటూ రాత్రి ప్రయాణము చేయుచు మదీనాకు ఆరవ రోజున చేరెను. ఆcహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వాకబు చేయుచు నేరుగా బనీ అబ్దుల్ అష్హల్ తెగలోని మస్‌జిద్‌నకు చేరుకొనెను. అప్పుడక్కడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని యుండిరి. ఆ కాలంలో మదీనాకు ప్రతి రోజు ఎందరో క్రొత్త వ్యక్తులు వచ్చేవారు. అందుకే అతడు వేరే ఉద్దేశంతో వచ్చాడు అని ఎవరికి అనుమానం కలుగలేదు. కాని అతడు మస్‌జిద్‌లోనికి ప్రవేశించి నేరుగా ఆcహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు వెళ్ళుచుండగా అతడి రాకను చూచి ఈ వ్యక్తి దురుద్దేశముతో వచ్చుచున్నాడని హుజూర్ (స) అనుచరులకు సూచించిరి. ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా అనుచరులకు సూచించిరి. కావున అతడు ఈ పదములు వినగానే మరింత వేగంగా హుజూర్ (స) వైపు రాసాగెను. కాని అంతలోనే ఒక అన్సారి నాయకుడు అసద్ బిన్ హుజీర్ వెంటనే లేచి అతన్ని పట్టుకొనిరి. పట్టుకొనుటకు చేసిన ప్రయత్నంలో వారి (రజి) చేయి అతని భర్చిపై పడింది. అప్పుడు అతడు భయంతో నా రక్తం నా రక్తం అని అరిచెను. అనగా నీవు నన్ను గాయపర్చినావు అని అరిచెను. అతన్ని బంధించిన తర్వాత ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని నీవెవరివి? ఏ ఉద్ధేశము తో ఇక్కడికి వచ్చినావో నిజంగా చెప్పుమని ప్రశ్నించిరి. అప్పుడతడు నా ప్రాణాలను ఎలాంటి హాని తలపెట్టనని వాగ్దానం చేసినచో చెప్పెదనని విన్నవించుకొనెను. అందుకు ఆcహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నీవు ఉన్నది ఉన్నట్లుగా సత్యమును తెల్పినచో మేము నిన్ను క్షమించెదమని తెల్పిరి. అప్పుడతడు మక్కాలో జరిగిన విషయమునంతయు పూసగ్రుచ్చినట్లుగా చెప్పెను. అంతేగాకా అబూసుఫ్యాన్ ఇంత బహుమానము ఇస్తానని చేసిన వాగ్దానమును కూడ తెలిపెను. అనంతరం ఆ వ్యక్తి మదీనాలో కొన్ని రోజులు బస చేసి, తన ఇష్టపూర్వకంగా ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలను ఆలకించి, ముసల్మానులతో ఉంటూ వారిని పరిశీలించి చివరికి ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంను స్వీకరించెను. అనగా ఇస్లాంలో చేరెను.

అబూసుఫ్యాన్ పన్నిన హత్యా కుట్ర వలన మక్కా వారి ఉద్ధేశములు, కదలికల గురించి మరింత ఎక్కువగా సమాచారము సేకరించాల్సిన అవసరమున్నదని స్పష్టమైనది. కావున ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇద్దరు అనుచరులు అమర్ బిన్ ఉమయ్యాహ్ జమ్రీ, సల్మా బిన్ అస్‌లమ్‌ను మక్కా వైపు పంపి అబూసుఫ్యాన్ హత్యా కుట్ర, అతని గత హత్యా ప్రయత్న చర్యలను దృష్టిలో వుంచుకొని అవకాశము లభించినచో ఈ యుద్ధ శత్రువును హతమార్చుటకు వారు అనుమతించిరి. కాని ఉమయ్యహ్, సల్మా బిన్ అస్‌లమ్ మక్కా చేరుకోగా ఖురైష్‌లకు ఈ విషయము తెలిసిపోయినది. కావున వీరు తమ ప్రాణాలు కాపాడుకొని మదీనాకు తిరిగి చేరుకొనిరి. మార్గమధ్యలో వారికి ఇద్దరు ఖురైష్‌ల గూడచారులు తారస పడ్డారు. ముస్లిముల కదలికలను, మరియు ఆcహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థితి గతులను ఎప్పటికప్పుడు సమాచారము తీసుకొని రావలెనని ఖురైష్‌లు వారిని పంపించిరి. గతంలో ఒకరిని పంపినట్లుగానే ఈ కుట్ర కూడ ఖురైష్ పన్నిన మరో హత్యా ప్రయత్న కుట్ర కావచ్చును. నవూజ్ బిల్లాహ్ ఆc హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలని భావించి పంపించి ఉండవచ్చును. కాని దేవుని దయ వలన వారి గూడచారమును గూర్చి ఉమయ్యహ్, సల్మా బిన్ అస్లంనకు తెలిసిపోయింది. అందుకని వారు వెంటనే ఆ గూడచారులపై దాడి చేసివారిని బంధించుటకు ప్రయత్నించగా, వారు కూడ ఎదురు దాడికి దిగినారు. ఈ దాడిలో ఒక గూడచారి హతమవ్వగా. రెండవ వ్యక్తిని వారు బంధించి తమతో పాటు మదీనాకు తీసుకొచ్చిరి.

ఈ దాడిని గూర్చి చరిత్ర కారులలో భిన్నాభి(ప్రాయములు గలవు. ఇబ్నే హషాషమ్ మరియు తి(బి ఈ ఘటణను హి(జి నాలుగవ సంవత్సరముగా పేర్కొనగా, ఇబ్నే సఅద్ హి(జి 6వ సంవత్సరముగా పేర్కొనడం జరిగింది. అల్లామా ఖుస్తలాని మరియు జర్కాని ఇరువురు ఇబ్నే సఅద్ కథనమునకు అధిక ప్రాముఖ్యత నిచ్చిరి. హ(జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) గారు కూడ అనేక చారిత్రక ఘట్టాలను అధ్యాయణం చేసి ఆ ఘటణ హి(జి 6వ సంవత్సరములోనే జరిగిందిని తేల్చి చెప్పినారు. వాస్తవం అల్లాహ్‌కు తెలియును. ఇబ్నే సఅద్ కథనాన్ని బెహ్‌హుఖి కూడ బలపర్చడం జరిగింది. కాని అందులో ఈ ఘటణకు చెందిన ఎలాంటి ఆధారం లభించడం లేదు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్

పుట 741-743)

హుదేబియా శాంతి ఒప్పందము సందర్భములో హజ్రత్ సల్మా బిన్ అస్లం (రజి) ను గూర్చి ఈ విధముగా తెలుస్తుంది. హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ ఇట్లు ఉల్లేఖించిరి. హుదైబియహ్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని వుండగా నేను చూశాను. హజ్రత్ ఇబాద్ బిన్ బిష్ర్, హజ్రత్ సల్మా బిన్ అస్లమ్ ఇద్దరు రక్షణ కవచములు ధరించి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు రక్షణగా నిలిచివున్నట్లు నేను చూచితిని. ఖురైష్ దూత సుహైల్ బిన్ అమర్ గట్టిగా మాట్లాడినపుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో నిదానంగా మాట్లాడాలని వీరిద్దరు అతన్ని వారించిరి. (కితాబుల్ ముఘాజి, సంపుటి 2, పుట 93, బాబ్ ఘజ్వ హుదేబియా దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004) ఈ సందర్భమున వారిద్దరు చేసిన ప్రత్యేక సేవను ఇక్కడ ప్రస్తావించబడెను.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఉఖ్బా బిన్ ఉస్మాన్(రజి). హజ్రత్ ఉక్బా బిన్ ఉస్మాన్(రజి) తల్లి గారి పేరు ఉమ్మె జమీలా బిన్త్ ఖుత్బా. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 300, వ మిన్ బని జురైఖ బిన్ ఆమిర్ బిన్ జురైఖ్.. దారుల్ అహయ ఉత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1996)

హజ్రత్ ఉక్బా (రజి) అన్సార్‌కు చెందిన బనూ జురైఖ్ తెగకు చెందినవారు. హజ్రత్ ఉఖ్బా మరియు వారి సోదరుడు హజ్రత్ సాద్ బిన్ ఉస్మాన్ ఇరువురికి బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొను అనుగ్రహము లభించినది. వివిధ చారిత్రక పుస్తకాలలో ఈ విధముగా పేర్కొనబడింది. ఉహద్ యుద్ధం జరుగుచున్న సమయంలో బలవంతమైన దాడి వలన యుద్ధం నుండి పారిపోయిన ముసల్మాను సైనికులలో వీరు ఇరువురు కూడ అనగా హజ్రత్ ఉక్బా బిన్ ఉస్మాన్ (రజి) మరియు హజ్రత్ సఅద్ బిన్ ఉస్మాన్ (రజి) కూడ గలరు. వారు ఇరువురు అవస్‌కు భిన్నముగా జల్ అబీర్ అను ఒక పర్వతము వరకు చేరుకొనిరి. మూడు రోజుల వరకు వారు అక్కడే బస చేసినారు. అవస్ అను ప్రాంతం మదీనా నుండి కొన్ని మైళ్ళ దూరంలో గలదు. మరల వారు ఇరువురు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగినదంతయు తెల్పిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. లఖద్ జహబ్‌తుం ఫీహా అరీజతన్ అనగా మీరు విశాల వంతమైన మైదానం వైపు పరుగెత్తినారు.

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించినారు. వారి తప్పును మన్నించారు. వారికి ఎలాంటి శిక్షను విధించలేదు.

మరల ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సహల్ (రజి). హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సహల్ (రజి) బనూ జహుర తెగకు చెందినవారు. ఈ తెగవారు బనూ అబ్దుల్ అష్అల్‌కు మిత్ర వర్గీయులు. కొన్ని కథనాలలో వీరిని ఘస్సాని తెగకు ఎచెందినవారిగా కూడ పేర్కొనడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) తాతాగారి పేరు కొందరు జైద్ అని మరి కొందరు రాఫిఅ అని పేర్కొన్నారు. హజ్రత్ అబ్దుల్లాహ్ తల్లిగారి పేరు సఅబ బిన్త్ తహియ్యానితా అని పేర్కొనడం జరిగింది. వీరి తల్లిగారు హజ్రత్ అబుల్ హైషమ్ బిన్ తహయ్యాన్ (రజి) గారి సోదరి. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) హజ్రత్ రాఫిఅ బిన్ సహల్ (రజి) సోదరుడు. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరి సోదరుడు హజ్రత్ రాఫిఅ (రజి) వీరితో కలసి ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధాలలో పాల్గొన్నారు. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఖందఖ్ యుద్ధములో అమరులైనారు. బనూ ఉవైఫ్‌కు చెందిన ఒక వ్యక్తి బాణము వేసి వారిని అమరుడిని చేసెను.

(సీరతున్నబవియ్య, ఇబ్నే హష్షామ్ పుట 464, అన్సార్ వమిన్ మఅహుం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

ముఘైరహ్ బిన్ హాకీమ్ ఇట్లు తెల్పిరి. నేను హజ్రత్ అబ్దుల్లాహ్‌ను మీరు (రజి) బదర్ యుద్ధంలో పాల్గొన్నారా? అని ప్రశ్నించగా, హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) అవును నేను బదర్ యుద్ధంలో పాల్గొన్నాను, అదే విధముగా బైఅత్ ఉక్బాలో కూడ పాల్గొన్నాను అని సమాధానమిచ్చిరి.


మదీనా నుండి 8 మైళ్ల దూరాన యున్న హమ్‌రావుల్ అసద్ అను ప్రాంతములో సంభవించిన యుద్ధములో హజ్రత్ అబ్దుల్లాహ్ పాల్గొనిరని సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పుస్తకము సిబ్లుల్ హుదాలో వ్రాసి యున్నది. ఉహద్ యుద్ధములో వీరు, వీరి సోదరుడు తీవ్రంగా గాయపడ్డారు. హజ్రత్ అబ్దుల్లాహ్‌కు అధికముగా గాయాలైనాయి. హమ్‌రావుల్ అసద్‌నకు చేరాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము విని ఈ ఇద్దరు సోదరులు పరస్పరం ఒకరితో మరొకరు ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మనము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఈ యుద్ధములో పాల్గొనకపోయినచో మనము ఎంతో కోల్పోయెవారము. గాయపడిన స్థితిలో ఉన్నప్పటికి వారిలో ఈ ఉత్సాహం గలదు. పటిష్ట విశ్వాసం గలదు. అనంతరం ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మనము ప్రయాణించుటకు మన దగ్గర ఎలాంటి వాహనము కూడ లేదు. ఏ విధముగా మనము యుద్ధం చేయగలమో అది కూడ తెలియదు. అప్పుడు నా వెంట రా మనము నడుచుకొంటూ వెళుదామని హజ్రత్ అబ్దుల్లాహ్ అనిరి. కావున వారిద్దరు పడి లేచుచు ప్రయాణం మొదలు పెట్టిరి. హజ్రత్ రాఫినకు చాలా బలహీనత కలిగినందున హజ్రత్ అబ్దుల్లాహ్ వారిని అప్పుడప్పుడు తమ వీపుపై ఎత్తుకొనేవారు, కొన్ని సార్లు వారు నడిచేవారు. ఇరువురు గాయపడినప్పటికి వారిలో కొంచం తక్కువ గాయాలు అయినవారు అధిక గాయాలైన వారిని తమ వీపుపై మోసుకొని వెళ్ళుచుండిరి. అలా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు ప్రయాణించుచుండిరి. బలహీనత వలన వారు కొన్ని సందర్భాలలో చివరికి కదలలేని పరిస్థితిలో ఉండేవారు. అలా చివరికి వారు ఇషా సమయమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. అనుచరులు మంట పెట్టుచున్నారు. గుడారాలు వేసి ఉన్నవి. రాత్రి వేళ వారు ఇరువురు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆ రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అంగరక్షకులుగా హజ్రత్ ఇబాద్ బిన్ బిష్ర్ యుండిరి. మీకెందుకు ఇంత ఆలస్యమెనదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రశ్నించిరి. వారు తమకు ఎదురైన ఇబ్బందిని తెలిపిరి. బదులుగా వారిద్దరి మేలు కోరుచు వారు సల్లం ఇట్లు ప్రార్థన చేసిరి. మీరిద్దరికి సుదీర్ఘ ఆయువు లభించినచో మీకు అశ్వములు, గాడిదలు, ఒంటెలు వాహనములుగా లభించును. కాని అవి మీరు నడుచుకొంటూ సాగించిన మీ ఈ ప్రయాణము కంటే ఉత్తమము కావు. దీని ఫలితము. శుభములు చాలా అధికం. (సుబులుల్ హుదా వ రషాద్ ఫి సీరతు ఖైరుల్ ఇబాదుల్ ముహమ్మద్ బిన్ యూసుఫ్ సంపుటి 4, పుట 310, అల్ బాబ్ అర్రాబిఅ అష్రఫి ఘజ్వ అహమరుల్ అసద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993). ఈ ప్రయాణం వలన మీకు లభించే పుణ్యం, ప్రతిఫలం, శుభములు చాలా ఎక్కువగా లభించును.

హమ్‌రావుల్ అసద్ యుద్ధమునకు కారణములు తెలుపుచు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు ఉహద్ యుద్ధము నుండి తిరిగి వచ్చిన తరువాత ఆరోజు రాత్రిని మదీనా వాసులు ఎంతో భయభ్రాంతులతో గడిపిరి. ఎందుకనగా బాహ్యముగా ఖురైష్ సైన్యము మక్కా వైపు వెళ్ళిపోయినను, బహుశా వారి ఈ చర్య

ముస్లిములను మోసము చేయుటకు అయి ఉండవచ్చుననే అనుమానము కూడ కలుగసాగెను. ఒక విధముగా వారు యుద్ధములో విజయం సాధించారు, కావున వారు మక్కావైపు ప్రయాణమై పోయారు. కాని ముసల్మానులకు బహుశా ఇది కూడ ఒక యుద్ధ పన్నాగంలోనే భాగమై ఉండవచ్చును, అకస్మాత్తుగా ఒక్కసారిగా వచ్చి మదీనాపై దాడి చేసినచో పరిస్థితి ఎలా ఉంటుంది అనే భయాంధోళనలు వారిని వెంబడించాయి. కావున ఆ రాత్రి మదీనాలో రక్షణ కొరకు కాపల దారులను ఏర్పాటు చేయబడెను. ప్రత్యేకించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహమునకు రాత్రంతా అనుచరులు కాపల కాసినారు.

ఈ అనుమానము కేవలం ఊహాజనితమే కాదని ఉదయం తెలిసిపోయెను. ఎందుకనగా ఖురైష్ సైన్యము మదీనా నుండి కొన్ని మైళ్ల దూరాన విడిది చేసి, ఈ విజయమును సదావకాశముగా భావించి మదీనాపై మరల ఎందుకు దాడి చేయకూడదని ఖురైష్ నాయకులు మాట్లాడుకుంటున్నారనే సమాచారము ఫజ్ర్ నమాజ్ కంటే ముందే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందినది. మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చలేదు, ముసల్మానుల మహిళలను తమ సేవకురాల్లుగా మార్చుకోలేక పోయారు, వారి ధనమును కూడ ప్రోగుచేసుకోలేక పోయారని కొందరు ఖురైష్‌లు పరస్పరం శాపవించుకొనుచుండిరి. మీకు ఆధిక్యత లభించింది, వారిపై విజయం చేకూరింది, అయినా మీరు వారిని సర్వనాశం చేయకుండా వారు మరల శక్తి మంతులు కావాలని వారిని వదిలి పెట్టినారా?, కావున ఇప్పుడు కూడ అవకాశం గలదు. అందుకే తిరిగి వెళ్ళి మదీనాపై ఒక్కసారిగా దాడి చేసి ముసల్మానులను వ్రేళ్లతో సహా బయటికి తీసి నాశనం చేయాలని అని మరి కొందరు ఉత్సాహంను చూపుతుండిరి. అందుకు భిన్నముగా మరికొందరు మీకు ఒక విజయము లభించినది దీనినే మీరు భాగ్యమని భావించుకొని తిరిగి మక్కా వెళ్ళండి. లేనిచో మీకు దక్కిన ఈ భాగ్యము కూడ చేజారిపోవును. ఆపై మీకు లభించిన ఈ విజయము అపజయముగా మారిపోకుండా చూసుకొనుము. ఎందుకనగా ఒకవేళ మీరిప్పుడు తిరిగి మదీనాపై దాడి చేసినచో వారు జీవన్మరణ సమస్యగా భావించుచు ముస్లిములు వీరోచితంగా యుద్ధము చేయుదురు, ఉహద్‌లో పాల్గొనని వారు కూడ ఇప్పుడు రణరంగములో దిగుతారు అని నచ్చజెప్పినారు. కాని ఉత్సాహవంతులు నిర్ణయమే స్వీకరించబడింది. అందుకే ఖురైష్‌లు మక్కాకు వెళ్ళకుండా తిరిగి మదీనాపై దాడి చేయుటకు సిద్ధమైనారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగానే ముస్లిములు వెంటనే యుద్ధంనకు సిద్ధము కావలెనని ఆదేశించిరి. కాని ఉహద్‌లో పాల్గొన్న వారు తప్ప మరెవ్వరు మాతో రాకూడదని కూడ హుజూర్ సల్లం నిబంధన విధించిరి. ఫలితముగా ఉహద్ యుద్ధ వీరులు గాయపడిన స్థితిలో ఉన్నప్పటికి (ఇద్దరు గురించి నేను ఇక్కడ ప్రస్తావించాను) వారు తమ గాయాలకు కట్లు కట్టుకొని తమ ప్రియమైన నేతతో కలసి ప్రయాణం సాగించిరి. ఆ సందర్భమును గూర్చి ఈ విధముగా లిఖించడం జరిగింది. ఆ సైన్యం మదీనా నుండి విజయం లభించిన సైన్యం శత్రువులను వెంబడిస్తూ వెళ్ళినట్లుగా గంభీరముగా బయలుదేరినది. 8 మైళ్ళ దూరము ప్రయాణించి వారు సల్లల్లాహు అలైహి వసల్లం హమ్‌రావుల్ అసద్‌నకు చేరుకొనిరి. అక్కడ ఇద్దరు ముస్లిముల శవములు మైదానంలో పడిఉండడంను గమణించారు. వివరాలలోకి వెళ్ళగా ఖురైష్‌ల కదలికలను కనుగొనుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన గూడచారులని తెలిసింది. కాని ఖురైష్‌లు సమయంను చూసి వారిని హతమార్చినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇరువురి కోసం సమాధి త్రవ్వించి ఆ ఇద్దరిని కలిపి ఒకే సమాధిలో ఖననం చేసిరి. అప్పటికే రాత్రి అయినందున అక్కడే బస చేయాలని నిశ్చయించుకొని బసకు తగిన ఏర్పాట్లు చేయాలని, అదే విధముగా వివిధ చోట్ల మంటలను రాజేయాలని ఆదేశమిచ్చిరి. క్షణాలలో ఆ మైదానంలో 500 చోట్ల అగ్ని జ్వాలలు ఎగిసిపడుచుండెను. దూరము నుండి చూస్తున్న ప్రతి వ్యక్తిని అవి భయభ్రాంతికి గురి చేయుచుండెను. చాలా భయభ్రాంతులకు గురి చేయుచుండెను. అక్కడ జనవాసాలు ఉన్నాయని చాలా మంది భావించసాగిరి. అక్కడక్కడ పెద్ద పెద్ద క్యాంపులు ఏర్పాటు చేయబడెను. ఆ సందర్భమున ఖజాఅ తెగకు చెందిన మాబద్ నామము గల ఒక అన్యారాధకుడైన నాయకుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయ్యేను. ఉహద్‌లో అమరులైన ముస్లిముల పట్ల సానుభూతి తెలిపి తన ప్రయాణము కొనసాగించెను. రెండవ రోజు మదీనా నుండి 40 మైళ్ల దూరాన వున్న రౌహ ప్రాంతమునకు అతడు చేరుకొనగా, అక్కడ ఖురైష్ సైన్యము విడిది చేసుకొని, మదీనాపై దాడి చేయుటకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు అతనికి కనిపించెను. మాబద్ తక్షణమే అబూసుఫ్యాన్ వద్దకు వచ్చి ఇట్లనెను. నువ్వు చేస్తున్నదేమిటి? అల్లాహ్ ప్రమాణముగా! నేనిప్పుడే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యమును హమ్‌రావుల్ అసద్‌లో చూచినాను. ఇంతటి వైభవమైన సైన్యమును నేనింతకు ముందు చూడలేదు. ఉహద్ పరాజయము వలన వారు ఉద్రేకముతో రగిలిపోతున్నారు. కనుక వారు మిమ్ములను చూడగానే నాశనం చేయుదురు. అబూసుఫ్యాన్ అతని సహచరులపై మాబద్ మాటల తీవ్ర ప్రభావము పడెను. కావున మదీనాకు వెళ్ళే ఆలోచనను విరమించుకొని సత్వరమే వారు మక్కా వైపు బయలు దేరిరి. ఖురైష్ సైన్యము పారిపోయిన సమాచారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందిన తర్వాత వారు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపి ఇట్లనిరి. ఇది అల్లాహ్ తఆలా వైభవము. అల్లాహ్‌యే అవిశ్వాసులలో భయము పుట్టించెను. ఆ తరువాత కూడ హుజూర్ (స) హమ్‌రావుల్ అసద్‌లో రెండు మూడు రోజుల వరకు అక్కడే ఉండి 5 రోజుల తరువాత మదీనా చేరుకున్నారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) పుట 504-505)

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఉత్బ బిన్ రబీఅ. హజ్రత్ ఉత్బా(రజి) తెగను గూర్చి చరిత్ర కారులలో భిన్నాభిప్రాయములు గలవు. హజ్రత్ ఉత్బా బిన్ రబీఅ (రజి) బహ్‌రహ్ తెగకు చెందిన వారని, మరియు బనూ లైజాన్‌కు మిత్ర పక్షకుల అని ఇబ్నే ఇస్‌హాఖ్ పేర్కొనగా, మరి కొందరు మాత్రం వారు (రజి) ఔస్ తెగకు మిత్రపక్షం వారని పేర్కొనడం జరిగింది. మొత్తానికి వీరి(రజి)కి బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము లభించినది. అల్లామా ఇబ్నె హజర్






అస్ఖలానీ ఇట్లు వ్రాసిరి. యర్మూక్ యుద్ధములో పాల్గొన్న నాయకులలో ఒకరి పేరు హజ్రత్ ఉత్బ బిన్ రబీఅ కూడ గలదు. నా దృష్టిలో ఇతడే ఆ అనుచరుడు.

(సీరతున్నబియా లి ఇబ్నే హష్షామ్‌పుట 469, అల్ అన్సార్ వ మిన్ మఅహుం మిన్ బని లూజాన్ ఈ హల్ఫాఇహిం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 284, ఉత్బా బిన్ రబీఅ బిన్ ఖాలిద్ దారుల్ అహయాత్తురాసుల్ అరబి బెహ్రూత్ లిబ్నాన్ 1996) (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 4, పుట 360, ఉత్బా బిన్ రబీఅ బిన్ ఖాలిద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005)

యర్మూక్ యుద్ధమును గూర్చిన వివరణ కొంత ఇలా గలదు. హిజ్రి 12-13 వ సంగలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు హజ్ యాత్రను పూర్తి చేసుకొని మదీనాకు చేరుకన్న వెంటనే హిజ్రి 13వ సంవత్సరము ప్రారంభములో ముస్లిం సైన్యంను సిరియావైపు పంపినారు. ఈ క్రమములోనే హజ్రత్ అమ్రూ బిన్ ఆస్(రజి)ను ఫలస్తీన్ వైపు, యజీద్ బిన్ సుఫ్యాన్, హజ్రత్ ఉబైదహ్ బిన్ జర్రహ్ (రజి) మరియు హజ్రత్ సురైహ్‌బిల్ బిన్ అస్నాలను సిరియా యొక్క పై భాగం బల్కా నుండి ప్రయాణం చేస్తూ తబూకియా వైపు చేరుకొమ్మని ఆదేశించిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ముందుగా ఖాలిద్ బిన్ సయీద్(రజి)ను అమీర్‌గా నియమించిరి. ఆ తరువాత యజీద్ బిన్ సుఫ్యాన్‌ను అమీర్‌గా నియమిస్తు ఉత్తర్వులు జారి చేసినారు. వీరు ఏడు వేల సైనికులతో కలసి సిరియా వైపు ప్రయాణమైనారు. ఇస్లామీయ సైన్యాధిపతులు తమ తమ సైన్యాలను తీసుకొని సిరియా చేరుకునెను. హర్‌ఖల్ స్వయముగా నడుస్తూ హింస్ ప్రాంతమునకు చేరుకొనెను. రోమియుల సైన్యం కూడ చాలా పెద్దగా ఉండెను. అతడు ముసల్మాను అమీరులకు భిన్నముగా వేరు వేరు నాయకులను నియమించుకొనెను. శత్రువుల తయారిని చూసి ముసల్మానులకు ఒక దశలో భయం పట్టుకొనెను. ఎందుకనగా ముస్లిం సైన్యం కేవలం 27వేలు మాత్రమే. పైగా వారిలో కొందరికి పటిష్ట విశ్వాసం లేకుండెను. ఆ పరిస్థితిని చూసి హజ్రత్ ఉమ్రూ బిన్ అస్ (రజి) ముస్లిం సైన్యాన్ని ఒకేచోట ప్రోగు కావాలని ఆదేశించిరి. ఎందుకనగా ఒకే చోట ఉండడం వలన చిన్న సైన్యమే అయినను ఓడించుటకు కష్టమగును. వారి సైన్యం ముందు మీ సైన్యం చిన్నదే అయినను, అందరు ఒకే చోట ఉండడం వలన వారు అంత త్వరగా మీపై విజయం సాధించలేరు. ఒకవేళ వేరు వేరుగా ఉన్నచో మీరు బాగుగా గుర్తుంచుకొండి, మీలో ఏ ఒక్క అమీరు కూడ మరొక అమీర్‌కు ఎలాంటి సహాయమును అందించలేడు. ఎందుకనగా మనకు భిన్నముగా పెద్ద పెద్ద సైన్యాన్ని నియమించడం జరిగింది. కావున యర్మూక్ ప్రాంతములో ముస్లిం సైన్యం మొత్తం ఏకం కావాలని నిర్ణయించుకున్నారు. వివిధ అమీరులందరు తమ తమ సైన్యాన్ని ఒకేచోట ప్రోగు చేసి అన్యారాధుల సైప్యంతో యుద్ధం చేయమని హజ్రత్ అబూబకర్ (రజి) కూడ సైన్యానికి సందేశాన్ని పంపినారు. మీరు అందరు ఏకమై ఒకే సైన్యముగా మారి అన్యారాధులతో యుద్ధము చేయండి, మీరు అల్లాహ్‌కు సహాయకులుగా నిలబడుము. అల్లాహ్‌కు సహాయకులుగా నిలబడిన వారికి అల్లాహ్ స్వయముగా సహకారమును అందించును. అల్లాహ్‌ను తిరస్కరించు వారిని అతడు అవమానపర్చును. మీలాంటి వారు సంఖ్యా పరంగా తక్కువగా ఉన్నప్పటికి మీరు ఎన్నడు కూడ ఓడిపోరు. హజ్రత్ అబూబకర్ (రజి) ఈ విధముగా సందేశమును పంపినారు. నిశ్చయముగా మీరు సంఖ్యాపరముగా తక్కువగా ఉన్నప్పటికి ఒకవేళ మీరు విశ్వాసంతో, ఐక్యతతో పోరాడినచో మీరు ఎన్నడు ఓడిపోరు. ఎందుకనగా మీరు దేవుని కొరకు పోరాడుచున్నారు. ఒకవేళ పది వేల కన్న అధికముగా సైన్యము ఉన్నప్పటికి వారు పాపములు చేయుచున్నచో వారు తప్పకుండా ఓడిపోవుదురు. అందుకే మీరు సంఖ్యాను చూసి ఆందోళన చెందకుము. ఎందుకనగా 10వేలకు పైన ఉన్న సైన్యము తప్పులు పాపములు చేసినచో ఆ సైన్యం తప్పకుండా ఓడిపోవును. అందుకే మీరు తప్పులు పాపాలు చేయకుండా జాగ్రతగా ఉండుము. మిమ్ములను మీరు పవిత్రులుగా తీర్చిదిద్దుకొనుము, ఐక్యమత్యముగా పోరాడుము. ఐక్యతకు శ్రీకారం చుట్టుతూ యర్మూక్‌కు చేరుకొనుము. మీలో ఉన్నటు వంటి ప్రతి అమీర్ తమ సైన్యంతో నమాజ్‌ను సలుపును. హిజ్రి 13వ సంవత్సరము సఫర్ మాసం నుండి రబిఉస్సాని మాసం వరకు ముసల్మానులు రోమన్‌లను చుట్టుముట్టి కోటను కట్టడి చేసిరి. అయినను ఆ సమయంలో ముసల్మానులకు ఎలాంటి విజయము చేకూరలేదు. ఆ సమయలో హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్(రజి)ను సలహాదారుడిగా నియమిస్తూ వెంటనే ఇరాక్ నుండి యర్మూక్ చేరుకోవాలని ఆదేశించిరి. ఆ సమయంలక్ష హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఇరాక్‌కు గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించుచుండిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) అక్కడికి చేరుకునే వరకు ప్రతి అమీర్ తమ తమ సైన్యంతో వేరు వేరుగా యుద్ధం చేయుచుండిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) అక్కడికి చేరుకొని సైన్యం మొత్తానికి ఒకే అమీర్‌ను నియమించుకోవాలని సూచించిరి. ఫలితముగా అందరు ఖాలిద్ బిన్ వలీద్‌నే తమ అమీర్‌గా స్వీకరించిరి. రోమ్ దేశ సైనికుల సంఖ్య సుమారు 2 లేదా రెండున్నర లక్షలుగా చెప్పుకోవడం జరిగింది. వారికి భిన్నముగా ముస్లిముల సంఖ్య 37 నుండి 46 వేల వరకుండెను. సుమారుగా 5వ భాగం అని చెప్పుకోవచ్చును. రోమ్ దేశ సైనికుల పరిస్థితి ఎలా ఉండెననగా 80వేల మందితమ కాళ్ళకు బంధాలను బంధించుకొనిరి. 40 వేల మంది గొలుసులతో తమను తాము బంధించుకొనిరి. వారందరు ప్రాణాలు అర్పించాలి గాని పారిపోకూడదని నిశ్చయించుకొని యుండిరి. ఒక లక్ష 20వేల మంది సైనికులు కేవలం పోరాడుతూ మరణించాలి గాని పారిపోకూడదనే ఉద్దేశంతోనే తమను తాము బంధించుకొనిరి. 80వేల మంది సైన్యం ఏనుగులను, గుర్రాలను కల్గి ఉండగా, మరో 80వేల మంది పాదచారుల సైన్యం. అనేక మంది ఫాద్రీలు సైన్యానికి ఉత్సాహం నింపుటకు వారి వెంట వచ్చారు. ఆ యుద్ధ సమయంలోనే హజ్రత్ అబూబకర్ (రజి) జమాది ఉల్ ఊలాలో అనారోగ్యమునకు గురైనారు, జమాది ఉల్ ఆఖిర్‌లో చివరికి పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

హజ్రత్ ఖాలిద్(రజి) ఇస్లామీయ సైన్యాన్ని అనేక బృందాలుగా విభజించిరి. సుమారు వారు 36 నుండి 40 బృందాలుగా విభజించినట్లు తెలుపడం జరిగింది. అయినా కూడ అందరు ఒకరి నాయకత్వంలోనే పోరాడుచుండిరి. ఆ బృందాలలో ఒక బృందానికి హజ్రత్ ఉత్బా బిన్

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

రబిఅ (రజి) నాయకత్వం వహించుచుండిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) వారితో ఇట్లనిరి. శత్రువులు చాలా అధిక సంఖ్యలో ఉన్నారు. కాని మనం ఇలా క్రమబద్ధీక రించుకోవడం వలన ముసల్మానుల సైన్యం శత్రువులకు పెద్దగా కనబడుతుంది. ఇస్లామీయ సైన్య గొప్పదనము మనము ఈ క్రింది విషయాల ద్వార తెలుస్తుంది. ఇస్లామీ సైన్యములోని సుమారు వెయ్యి మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ముఖమును సందర్శించిన వారుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరులు వంద మంది యుండిరి. ఇరు పక్షముల మధ్య భీకర పోరు సంభవించెను. ఇంతలోనే మదీనా నుండి ఒక రాయబారి ఒక సందేశమును తీసుకొని వచ్చిరి. దళాధిపతులు వారిని అడ్డుకొనగా వారు అందరు క్షేమముగానే ఉన్నారు అని తెలిపిరి. కాని వాస్తవానికి ఆ రాయబారి హజ్రత్ అబూబకర్ (రజి) మరణవార్తను తీసుకొని వచ్చిరి. వెంటనే ఆ దళాధిపతులు ఆ రాయబారిని హజ్రత్ ఖాలిద్(రజి) వద్దకు తీసుకొని వెళ్ళగా, వారు హజ్రత్ ఖాలిద్ (రజి)కు రహస్యముగా హజ్రత్ అబూబకర్ (రజి) మరణవార్తను వినిపించిరి. అంతేగాకా సైనికులకు ఈ విషయం తెలుపలేదని వారికి చెప్పిన విషయమును కూడ హజ్రత్ ఖాలిద్(రజి)కు తెల్పిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) ఆ లేఖను తీసుకొని తమ విల్లు సంచిలో దాచుకొనిరి. ఎందుకనగా ఒకవేళ ఈ విషయం సైన్యానికి తెలిసినచో సైన్యం ధైర్యమును కోల్పోయి చెల్లా చెదురవును అని భావించిరి. అలా జరిగినచో ముసల్మానులు సరిగా యుద్ధం చేయలేరు కూడ. మొత్తానికి ముస్లిం సైన్యం ఎంతో ధైర్యంతో సాయంత్రం వరకు పోరాడుతునే ఉంది. చివరికి రోమ్ దేశ సైనికులు పరుగులు తీయడం ప్రారంభించారు. ఆ యుద్ధంలో సుమారు ఒక లక్ష మంది రోమన్ సైన్యం హతమైనది. మూడు వేల మంది ముసల్మానులు అమరులైనారు. ఆ అమరులలో హజ్రత్ అక్రమా బిన్ అబూ జహల్ (రజి) కూడ ఒకరు. ఖైసర్‌కు ఈ పరాజయంను గూర్చి తెలియగానే అతడు హంస్ నుండి వెనుదిరిగి పారిపోయెను.

యర్మూక్ యుద్ధము తర్వాత ఇస్లామ్ సైనికులు సిరియా మరియు ఎబిసీనియా అంతట చేరి కన్సరీన్, అన్తాకియా, జూమా, సర్‌మేన,తైజీన్, కోరస్, తల్అజార్, జలూక్, రబాన్ మొదలగు ప్రాంతాలను సునాయసంగా వశపరచుకొనిరి. ( తారిఖ్ తిబ్రి సంఉటి4, పుట 53-63 దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2002)

నేడు ఈ అనుచరులను గూర్చియే ప్రస్తావించడం జరుగుతుంది. బహుశా రమజాన్ తరువాత మరల అనుచరుల జీవిత చరిత్రపై ప్రసంగాలు కొనసాగును. ఇన్షా అల్లాహ్. వచ్చే వారం నుండి రమజాన్ ప్రారంభమగును.

ఇప్పుడు నేనొక జనాజనుగూర్చి మీ ముందు ప్రస్తావించెదను. జుమా నమాజ్ తరువాత జనాజ నమాజ్‌ను చదువించెదను. ఈ జనాజ గౌ॥ రాజకుమార్తే సబీహ బేగం గారిది. వీరు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి మనుమరాలు. అనగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి పెద్ద కూతురు కుమార్తే. మరియు హజ్రత్ మిర్జా రషీద్ అహ్మద్ గారి కుమార్తే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మనువడు మరియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి), హజ్రత్ ఉమ్మే నాసిర్ రజియల్లాహు అనుహా గారి కుమారుడైన రాజకుమారులు మిర్జా అన్వర్ అహ్మద్ గారి శ్రీమతి. 90 సం॥ల వయసులో ఏప్రిల్ 30వ తేదీన తాహిర్ హార్ట్ ఇన్స్టూట్యూట్‌లో మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలహి రాజివూన్.

ఈ విధముగా చూసుకున్నచో బంధుత్వ పరంగా నాకు అత్తమ అవుతుంది. మిర్జా రషీద్ అహ్మద్ గారు మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి కుమారులు. నేను ముందుగా తెల్పినట్లు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి పెద్ద కుమార్తే అమ్తుల్ సలాం భేగం గారి కుమార్తే. హజ్రత్ అమ్మాజాన్ రజియల్లాహు అనుహా రబ్వాలో తమ వంశంలో చివరిగా వీరి వివాహంలోనే పాల్గొన్నారు. అంతేగాకా వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా గారి శ్రీమతి గారైన హజ్రత్ సయ్యదహ్ ఆసిఫా భేగం గారికి అక్క గారు. వీరికి మరొక సోదరి మరియు ముగ్గురు సోదరులు గలరు.

వీరి సోదరి అనీస ఫౌజియా భేగం గారిట్లు వ్రాసినారు. కుటుంబములో పెద్ద కుతురు. అందుకని తల్లిదండ్రులు ఏదేని విషయంలో వీరినే సలహాలు అడిగేవారు, వారి సలహాలకే ప్రాధాన్యతనిచ్చేవారు. పైగా ఎంతో వివేకవంతురాలు కూడ. వారిపై చాలా నమ్మకాన్ని కల్గి ఉండేవారు. వీరు కూడ తమ తల్లిదండ్రుల నమ్మకానికి పూర్తి అనుకూలముగా నడుచుకునేవారు. తమ కన్న చిన్న సోదరుల, సోదరీమణుల ఆలన పాలన కూడ చూసుకునేవారు. వారికి మంచి క్రమ శిక్షణనిచ్చేవారు. మరల వీరిట్లు వ్రాసిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు గారి కుమారులలో ఒక కుమారునితో నా వివాహ ప్రస్తావన వచ్చినప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు గారు ఇలా తెల్పినారు. వీరిది చాలా మంచి కుటుంబం. వీరి కుటుంబం నుండి ఇద్దరు ఆడపడుచులు నా ఇంటి కోడలుగా వచ్చారు. అనగా ఒకరు నేను జనాజ గురించి ప్రస్తావించుచున్న వారు, మరొకరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారి శ్రీమతి. ఆ ఇద్దరు అక్కా చెల్లల్లు నా ఇంటి కోడల్లు. వారు చాలా ప్రేమాభిమానాలను కల్గి ఉన్నవారు, కుటుంబాన్ని ఉమ్మడిగానే కొనసాగించుటకు ప్రయత్నించువారు.

వీరి కుమారుడు ఒకరు ఇలా వ్రాసిరి. మా తల్లిగారు చాలా సాధారణ జీవితంను ఇష్టపడువారు, అందరి మంచి చెడులను గూర్చి ఆలోచించేవారు. ఆపన్నహస్తులకు సహాయం అందించేవారు, వారి అవసరాలు తీర్చేవారు, ఎంతో సానుభూతి పరురాలు. పేదల పట్ల చాలా దయానుగ్రహమును కల్గి ఉన్నవారు. వారు చెప్పే నీతి పాఠాలు విన్నచో కన్నీరు కారుతుండేవి. సాధ్యమైనంత వరకు సహాయము అందించేవారు. వారిలో ఈ లక్షణం ఉన్నదనుటలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తమ సేవకుల పట్ల కూడ ఎంతో ప్రేమగా వ్యవహరించేవారు. వారి కుమార్తే ఒకరు ఇలా వ్రాసినారు. సేవకురాల్లను ఎంత గొప్పగా చూచుకునే వారనగా, వారిలో ఒకరు తన వివాహంకు వీరితో మీ కుమార్తేకు ఇచ్చినట్లుగా నాకు కూడ కట్న కానుకాలు ఇవ్వమని అడుగగా వారు ఆ సేవకురాలికి తమ కుమార్తేలకు ఇచ్చినట్లుగానే కట్న కానుకాలను ఇచ్చారు.

వీరికి ముగ్గురు కుమార్తేలు ఒక కుమారుడు గలరు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేసినారు. నిన్న వారి జనాజ నమాజ్ చదువించి బెహ్‌ష్తి మఖ్బరహ్‌లో సమాధి చేశారు. అల్లాహ్ తాలా వారి పిల్లలకు కూడ వారి తల్లి అడుగుజాడలో నడుచుకొను భాగ్యంను ప్రసాధించును గాకా!, పరస్పరం ప్రేమాను రాగాలతో కలసి మెలసి ఉండు భాగ్యంను కూడ అనుగ్రహించును గాకా!, జమాఅత్ పట్ల, ఖిలాఫత్ పట్ల ఎల్లప్పుడు అనుబంధముతో ఉండు భాగ్యంను ప్రసాధించును గాకా!. (ఆమీన్).

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

(12వ పేజి తరువాత )

ఉన్న సమయంలో హ|జ్రత్ ముహమ్మద్ (స) ఆస్థానంలో హస్సాన్ బిన్ సాబిత్ (ర) గారి పద్య పంక్తిని పదే పదే పఠిస్తుండిరి. అంతేగాక వెను వెంటనే వారి కన్నులలో నుండి కన్నీరు దారలు కారుచుండెను,"

(తారీకే అహ్మదియ్యత్ సంపుటి2, పుట 577-578)

ప్రియ శ్రోతలారా! ఇచట ఒక నిమిషం నిలబడి ఆలోచించండి. ఒకరి మిత్రుడు లేదా బంధువు మరణించినచో ఆ బాధను సమయం అనే ఔషదం నెమ్మది నెమ్మదిగా మాయం చేస్తుంది. కాని ఈ అభిమానిని ఒక్కసారి చూడండి, తమ ప్రియుడు పరమపదించి 1300సం॥ లైనను, వారి మరణపు స్మరణ గుర్తుకు రాగానే ఆ ఉద్వేకములో ఒక తూఫాన్ అల వచ్చినట్లు వారిలో ఉద్వేగం నిండుతుంది. అంతేగాక ఒక అనుచరుడు 1400సం॥ పూర్వం వ్రాసిన ఒక పంక్తిని నేటికి పఠించుచూ ఈ పంక్తి నా నోటి నుండి వచ్చినచో ఎంత బాగుండునో! అని ఆవెధనతో రోదించడం జరుగుతుంది. వాస్తవము ఏమనగా, హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం కోసం మరణించుటకు కూడ వెనుకడాని తత్వం వారిది.

శ్రోతలారా! ప్రేమాభిమానవు అర్ధమును పదాలలోకి తీసుకరాలేము, వర్ణించలేము. ఇది ఎంత సున్నితమైన అంశమనగా, దానిని అర్ధం చేయించలేము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి.

నా ఈ విరహ వేదనను, విరహ వేదనను అనుభవించు వారె అర్ధం చేసుకొందురు. నా ప్రపంచమును వారు తెలుసుకొందురు. ప్రేమను ఎవరు అంచన వేయలేరు.

హుజుర్ (అ)గారికి హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పై గల అభిమానమును, ప్రేమను ఎవరు అంచన వెయలేరు, హ|జ్రత్ మున్నీ జఫర్ అహ్మద్ సాభ్ కపుర్తల గారి ప్రత్యక్ష సాక్షమేమనగా, ఒకసారి అనుకోకుండా హుజూర్ (అ) గారికి విపరితమైన తలనొప్పి వచ్చెను ఫలితముగా వారి చేతులు, కాళ్ళు మంచువలే చల్లగా మారిపోయెను, నేను తలపై చేయి వేసీ చూడగా వారి నరాలు బలహీనతగా కనిపించెను, అప్పుడు హుజూర్ గారు ఈ విధముగా తెల్పిరి. ఇస్లాం పై చేయబడిన ఆరోపణలలో నీకు గుర్తున్నా ఏదైన ఆరోపణను తెలుపుము. ఆ ఆరోపణనకు సమాధానం వ్రాసినచో నాలో ఉచ్చహం పెరుగును, ఆ ఉత్సాహం వలన నా శారీరం సాధారణ స్థాయికి చేరుకొనునని వారు (అ) తెల్పిరి. అందుకు నేను హుజూర్ నాకు ఈ సమయంలో ఏ ఆరోపణ కూడ గుర్తుకు రావటం లేదని సమాధానం ఇచ్చాను. ఆ తదుపరి వారి (అ) ఒకవేళ నీకు హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పొగుడ్తూ వ్రాసిన పద్యాలలో ఏదైన పద్యము గుర్తున్నచో చదివి వినిపించమని అడిగిరి. అందుకు నేను బరాహీనే అహ్మదియ్యలో గల " ఏ ఖుదా, ఏ చారయే ఆజర్‌మా" పద్యమును మదుర స్వరంతో చదివి వినిపించగా, వారు (అ) పడుకొని ఆ పద్యమును ఆలకించ సాగిరి. కొంత సమయంలోనే వారి (అ) శరీరంలో ఉష్ణోగ్రత హెచ్చించడం ప్రారంభమయ్యెను. ఇంతలోనే నాకు ఒక ఆరోపణ గుర్తుకొచ్చినది. నేను ఆ ఆరోపణను వినిపించగానే హుజూర్ (అ) ఉద్రేకముతో లేచి కూర్చొనిరి. ఉపన్యాస రూపంలో వారు (అ) ఆ ఆరోపణలను ఖండిస్తూ సమాధానం నిచ్చిరి. ఆ ఉపన్యాసం వినుటకు అనేకులు వారి వద్దకు చేరిరి. ఇలా హుజూర్ (అ) గారి తల నొప్పి మాయమయేను. ( అస్ హాబే అహ్మద్, సంపుటి 4, పుట 95-96)

అదే విధముగా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇట్లు తెల్పిరి:

" ఒకసారి మోహ|ర్రము మాసములో హుజూర్ (అ) గారు తమ తోటలో మంచంపై విశ్రాంతి తీసుకొనుచూ, మా సోదరి ముబారకా బేగం, మా సోదరుడు కీ॥శే॥ ముబారక్ అహ్మద్ వారివురు మా అందరిలో చిన్నవారైనందున మోహ|ర్రము కథను వినిపించెదను రండి అని, హుజూర్ (అ) గారు వారిద్దరిని తమ వద్దకు పిలుచుకొనిరి. వారు సమీపంనకు చేరగానే హుజూర్ (అ) గారు ఎంతో విషాధకరముగా హ|జ్రత్ ఇమాం హుస్సేన్ (ర) గారి అమరత్వపు గాథను వినిపించిరి. వారు (అ) ఆ గాథను వినిపిస్తూ, కన్నీరు మున్నీరైనారు. ఆ విషాధ కథనాన్ని వినిపించిన తరువాత హుజూర్ (అ) ఎంతో బాధతో "ఆ దుష్ట యజీద్‌లు మన మహా ప్రవక్త (స) మనువడిపై ఈ విధముగా దౌర్జన్యము చేసిరి. కాని అల్లాహ్ తాలా ఆ దుర్మార్గులను అతి తొందరలో శిక్షించును" అని శపించిరి. ఆ సమయంలో వారు చాలా ఆవేదనకు లోనైనారు. తమ ప్రియతమ నాయకుడి సహృదయుడి వీరమరణ గాథ వారి(అ) మదిలో అశాంతిని నెలకొల్పెను. హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గల అభిమానం వలనే వారి (అ)కి ఇంతగా బాధ కల్గినది. (జల్సా సాలానా ఉపన్యాసము రబ్వా 1960, హ|జ్రత్ సయ్యదా నవాబ్ ముబారకా బేగం)

మరోచోట వారు (అ) ఇలా తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి.

హ|జ్రత్ ముహమ్మద్ (స) సౌందర్యముపై, నా హృదయము, ఆత్మ అర్పితము. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబీకుల పాదాల దూళిపై కూడ అర్పితుడనైనాను.

శ్రోతలారా! వాస్తవానికి హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలన్నియు, అవి పద్యా భాగంలో గాని, గద్య భాగంలో గాని, ఉర్దూ, ఫార్శి మరియు అరబీ మొ॥ భాషలలో గాని, వాటిలో కేవలం హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై గల ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు, త్యాగ స్ఫూర్తి, అంకిత భావాలతో మాత్రమే నిండియున్నాయి. వాటిలో నుండి రెండు ఉపదేశాలను మీ ముందు చదివి వినిపించెదను.

హుజూర్(అ) ఇలా తెల్పిరి: "అతి శ్రేష్టమైన తేజస్సు మానవుడికి ఇవ్వబడినది, అనగా సంపూర్ణ మానవుడికి. ఆ తేజస్సు దేవదూతలలో లేదు, నక్షత్రాలలో లేదు, చంద్రునిలో లేదు, సూర్యునిలో లేదు, భూమండలంపై గల నదులలో లేదు, సముద్రాలలో లేదు, ముత్యాలలో లేదు, పగడాలలో లేదు, వజ్ర వైధుర్యాలలో లేదు, మొత్తానికి ఆ తేజస్సు భూమ్యాకాశాలలో గల ఏ వస్తువులలోను లేదు. కేవలం మానవునిలోనే గలదు. అనగా, సంపూర్ణ మానవునిలో. సంపూర్ణత యొక్క ఆరంభము, అంతము, ఉన్నత స్థాయి, శ్రేష్ఠమైన స్థాయి గల వారు కేవలం మన ప్రియతమ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, జీవన కారకుడు హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. "

(ఆయినా కమాలాతే ఇస్లాం)

"హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తల నాయకుడిగా, (ఖాతమున్నబియీన్‌గా) విశ్వసించనంత వరకు, మనో వాంచనల నుండి దూరము ఉండనంత వరకు, తమ సంభాషణల, ఆచరణల ద్వారా హుజూర్ (స) ఖాతమున్నబియ్యిన్‌గా నిరూపించనంత వరకు మీరు స్వచ్ఛమైన ముస్లింలు, హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించు వారు కాజాలరని నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. ......... హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాశ్వత ప్రవక్తుత్వమును ప్రపంచములో స్థిరపర్చుటకు, అసత్య ప్రవక్తుత్వములను అంతమొందించుటకు అల్లాహ్ తాలా నా హృదయములో ఈ ఉద్రేకమును రేపెను. అంతేగాకా హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వమును, గౌరవమును మరల స్థిరపర్చుట కోసమే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను సృష్టించెను.(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 64)

మరల మన ప్రవక్త (స) ను పొగుడుచూ తమ అరబీ పద్యములో ఈ విధముగా వ్రాసిరి. "ఓ నా ప్రవక్తా! నీవు ప్రేమా మార్గం ద్వారా నా హృదయములో, నా మేథస్సులో, నా ఆత్మలో ప్రవేశించావు. ఓ నా ప్రవక్త! నా ఆత్మ ఏనాడో నీ అధీనములోనికి చేరినది. కావున నా శరీరము నీ వద్ద విహరించుటకు తపన పడుచున్నది. నాకు విహరించు భాగ్యము

లభించినచో ఎంత బాగుండునో!.

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా ! నేను తప్పక మరణించెదను, కాని నా హృదయములో గల నీ ప్రేమకు ఎన్నడు మరణం లేదు. నా సమాధి నుండి కూడ నీ ప్రేమాభిమానాల సంభాషణలే వినిపిస్తుంటాయి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో ప్రవక్త (స) గారి కోసం తమను తాము అర్పితం చేసుకోవాలనే తపన ఉండేది. దానిని వారు (అ) ఈ విధముగా వివరించిరిః-

" నా ప్రాణము, నా దేహం అన్ని ముహమ్మద్ (స) మార్గంలో అర్పించడమైనవి. ఇదే నా హృదయాకాంక్ష. నా ఆకాంక్ష నెరవేరినచో ఎంత భాగుండెనో!."

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా! ఒకవేళ, మీ వీధిలో మీ అభిమానుల తలలు నరికి వేయబడుచున్నచో, అందరికన్న ముందర నేనే మీ అభిమానినని అని ఎలుగెత్తి ప్రకటించెదను. (ఆయినా కమాలాతే ఇస్లాం)

అంకిత స్వభావపు ఈ స్ఫూర్తి, కేవలం బాహ్యముగానే కాకుండా, వారి జీవితంలో అనుక్షణం, వారి నైజపు అణువణువు, వారి హృదయపు ప్రతీ కోణం ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమై పోయినది. వారి ధర్మ సేవలో తమ జీవితము నంతయు అర్పించిరి. ఇస్లాంను సజీవ పర్చుటకు, దాని వైభవమును ప్రపంచమునందు చాటుటకు వారు (అ) ఎంతో ఆవేధనతో ప్రార్ధనలు చేసిరి. జీవితమంతయు ఇస్లాం వ్యతిరేకులతో రచనల ద్వారా ఆధ్యాత్మికముగా ధర్మ యుద్ధం చేసిరి. వారు (అ) ప్రతి చోట ఇస్లాం వ్యతిరేకులను ఓడించిరి. వారిని నిస్సహాయకులుగా, నిష్ప్రయోజకులుగా మిగిల్చిరి.

రూహాని ఖజాయిన్ లాంటి అద్భుత రచనలను వారు తమ జ్ఞాపకముగా విడిచి వెళ్ళిరి. వారు (అ) చేసిన ఇస్లాం సేవలకు, త్యాగాలకు ఆ రచనలు నిలువెత్తు నిదర్శనాలు. అన్యులు కూడ వారి రచనలను ఎలుగెత్తి చాటిరి. అంతేగాకా వారిని ఇస్లాం యొక్క విజయవంతమైన సైన్యాధిపతిగా కూడ కీర్తించిరి. వాస్తవానికి ఇస్లాం సేవలో విజయము సాధించుటకు, ఇస్లాం వైభవమును ప్రపంచములో చాటి చెప్పుటలో గల ముఖ్య కారణం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల స్వచ్ఛమైన అభిమానము. ఈ స్ఫూర్తి కోసమే వారు అనేక రకాల బాధలను ఎదుర్కొన్నారు. దుర్భాషణలను సహించారు. వారి(అ) పై అవిశ్వాసపు ముద్ర కూడ పడినది. అయినా కూడ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నామము చెరిగిపోకుండా, పూర్వం కన్నా అధిక వైభవముతో ప్రజ్వరిల్లునట్లు చేస్తూ, వారు తమ అంకిత భావమును చెరిగిపోకుండా కాపాడుకొనిరి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్(అ)కు గల అంకిత భావం ఈ క్రింద పేర్కొనబడిన వారి ప్రయత్నముల ద్వారా కూడ తెలుస్తుంది. వారు తమ మరణమునకు కొన్ని రోజుల ముందే "పైఘామే సులహ్" శాంతి సందేశపు నామముతో ఒక పుస్తకమును రచించిరి. ఆ రచనలలో హిందు ముస్లింల మధ్యగల సంఘర్షణ, విధ్వేషమునకు మూల కారణం ధార్మిక విభేదాలని నిశ్చయించిరి. అంతేగాకా అన్ని ధర్మాల పండితులను, అవతారులను గౌరవించుటయే ఇస్లాం బోధనల సారంశమని కూడ వారు (అ) తెలియజేసిరి. ఫలితముగా వివిధ ధర్మాల వారి మధ్య సంధి కుదుర్చుటకు వారు (అ) తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి.

"ఒకవేళ హిందువులు, ఆర్యులు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని దైవ ప్రవక్తగా స్వీకరిస్తూ, ఇక ముందు వారిని వ్యతిరేకించకుండా, దుర్భాషలాడకుండా ఉండుటకు సిద్ధముగా ఉన్నచో అహ్మదీయులమైన మేము ఎల్లప్పుడు వేధాలను, ఉపనిషత్తులను, వారి పండితులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించు కొందుమని అందరి కన్న ముందు ఆ ఒప్పంద పత్రముపై సంతకము చేయుటకు నేను సిద్ధముగా ఉన్నాను. ఒకవేళ అలా ఆచరించని యెడల మేము మూడు లక్షల రూపాయలను జరిమానగా హిందువులకు చెల్లించెదమని తెల్పుచున్నాను. కావున హిందువులు స్వచ్ఛందముగా సంధిని కోరుచున్నచో వారు కూడ ఈ విధముగా ఒప్పంద పత్రముపై సంతకాలు చేసి ఇవ్వవలెను. ఆ ఒప్పంద పత్రములో వ్రాయబడు అంశం ఈ విధముగా ఉండవలెను. మేము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వమును అంగీకరించెదము, మరియు వారి(స)ని దేవుని సత్య ప్రవక్తగా విశ్వసించెదము. ఇకపై వారిని గౌరవముగా పిలుచుకొందుము. మీరు గౌరవించినట్లే గౌరవించెదము. ఒకవేళ ఒప్పందము ప్రకారం నడుచుకొనని యెడల మేము కూడ మూడు లక్షల రూపాయలను అహ్మదీయులకు జరిమానగా చెల్లించెదము.(పైఘామే సులహ్, పుట 25)

ప్రియ శ్రోతలారా! ఇది ఎంతో అత్యంత వైభవోపేతమైన సంధి. ఈ సంధి నిబంధనలను అనుసరించినచో ధార్మిక అల్లరులు అంతమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హృదయములో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానమే ఈ అరుదైన సంధికి ప్రేరేపించిన అంశం. ఈ స్వచ్ఛమైన సంధి మార్గమును ప్రపంచము ముందు ప్రవేశపెట్టినా కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను దూషించు వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా హెచ్చరించిరి.

" దైవ భీతిని వీడి, మా గౌరవనీయులైన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల దుర్భాష లాడి, నిందలు వేసి, వారిని చెడుగా చిత్రీకరించిన వారితో మేము ఎలా సంధిని కుదుర్చుకోగలము?. మేము భూ సొరంగాలలో దాగిన పాములతో, పొదల చాటున దాగినతోడెళ్ళతో సంధిని కుదుర్చుకుంటాము గాని, మా పంచ ప్రాణాలకు, మా తల్లి దండ్రులకు సమానులైన మా ప్రవక్తపై అపవిత్ర దాడులు చేయువారితో మేము సంధిని కుదుర్చుకోలేమని నిశ్చయముగా తెలుపుచున్నాను. దేవుడు మా అందరికి ఇస్లాంలో మరణంను ఇచ్చును గాకా! మా విశ్వాసం వృధా అయ్యే ఏ కార్యమును మేము ఆచరించము. (రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 459)

وآخر دعوانا ان الحمد للہ رب العلمین


## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 06 JUN 2019 Issue No. 23

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.**
**(హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి.)**

(గత సంచిక తరువాయి భాగం)

గౌరవనీయులైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ ఫాధ్రిలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరకి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "

(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి5, పుట 15)

ప్రియమైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదలికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ అంశంలో నేను ముందుగా హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

"నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్‌ఖుహు ఖుర్‌ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్‌ఖుహు హుబ్బ ముహమ్మదిన్ వ ఇత్తబాయిహీ అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను" (సీరతుల్ మహ్దీ, ఉల్లేఖన సంఖ్య 975)

అనగా ఏ విధముగానైతే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సులక్షణాలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా యుండెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సులక్షణాలు కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు మరియు అనుసరణకు, సంపూర్ణ విధేయతకు అనుకూలముగా యున్నవి.

ఒక వాజ్యము విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని రోజులు గుర్దాస్‌పూర్‌లో బస చేసిరి. వేసవి కాలం అయినందున రాత్రి వేళలో కూడ వేడి ప్రభావం అధికముగా యుండెను. హుజూర్ (అ) గారు రాత్రి వేళలో విశ్రాంతితో నిద్రించుటకు అనుచరులు హుజూర్ (అ) గారి కోసం భవనంపై మంచమును వేసి యుంచిరి. కాని ఆ భవనమునకు చుట్టు రక్షణ గోడలు లేనందున హుజూర్ గారు అచట నిద్రించుటకు సముఖత చూపలేదు. పైగా రక్షణ గోడలు లేని భవనంపై నిద్రించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు మీకు తెలియదా? అని తమ అనుచరులను కూడ మందలించి, ఆ రాత్రి క్రింది గదిలోనే నిద్రించిరి. (సీరతే తయ్యబా, పుట 109)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు తమ గదిలో నిద్రించుచుండిరి. ఆ రోజే ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు కూడ వారి (అ)తో అదే గదిలో నిద్రించుచుండిరి. రాత్రి వేళలో ఎవరో ఒకరు వచ్చి హుజూర్ (అ) గారి కోసం తలుపు తట్టగా, అచట నిద్రించుచున్న అతిథులలో ఒకరు మేల్కొని తలుపులు తెరుచుటకు లేచుచుండెను. వారిని చూసి హుజూర్ (అ) గారు " ఆగండి. మీరు అతిథులు, అతిథులను గౌరవించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉపదేశించిరి," అని తెలుపుచూ వారే స్వయముగా వెళ్ళి తలుపులు తెరిచిరి. (సీరతే తయ్యబా, పుట 110)

గౌరవ నీయులైనా శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను ఆదర్శముగా తీసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితమును గడిపిరి. అంతేగాకా తమ అనుచర వర్గమును కూడ వారి (స) అడుగుజాడలోనే నడువలెనని ఆదేశించిరి. ప్రత్యేకించి పురుషుల నుద్దేశించి వారు (అ) ఇలా హితోపదేశం చేసిరి.

"పురుషులు తమ స్త్రీలకు గృహ పనులలో సహాయమును అందించవలెను. ఇది కూడ ఒక సత్కార్యమె. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ స్త్రీలకు ఇంటి పనులలో సహాయము అందించేవారు. " ( సీరతుల్ మహ్దీ, సంపుటి5, పుట318)

వారి అనుచరులలో ఒకరు మిర్జా దీన్ ముహమ్మద్ గారు ఇలా తెల్పిరి: హుజూర్ (అ) గారు నన్ను ఫజర్ నమాజ్ కోసం మేల్కొల్పుటకై తమ చేతి వ్రేళ్లను నీటిలో ముంచి ఆ నీటి బిందువులను నా ముఖంపై చల్లేవారు. ఒకరోజు నేను హుజూర్ మీరు నన్ను పిలిచినచో నేను మేల్కొంటాను కదా? అని విన్నవించగా,

" మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధానాన్నే అనుసరించేవారు"

అని ఆ సత్య దాసుడు సమాధానం ఇచ్చిరి.

(సీరతుల్ మహ్దీ సంపుటి3, పుట 20)

శ్రోతలారా! ఈ సంఘటనలన్నియు ప్రజల మధ్యనే జరిగినవి కాని, మానవుని అసలైన రూపం అతని ఏకంత సమయంలో బహిర్గత మవుతుందని కొందరు భావిస్తుంటారు. ఏకంతములో ఎలాంటి నాటకములు ప్రదర్శించలేరు, ఈ వాస్తవాన్ని తెల్పుచూ హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు హజ్రత్ ముహమ్మద్ (స) తో ఉన్న ప్రేమ కేవలం వ్రాత పూర్వకమైనది, ప్రదర్శించుట వరకే పరిమితమైన ప్రేమ కాదు, వారి (అ) సంభాషణలు, ఆచరణ, కదలికలు, నిశ్చల స్థితిలోను ఆ ప్రేమ సజీవమైనదిగా, బలమైనదిగా, మనకు దర్శనమిచ్చును. ఒకసారి వారు ఏకంతములో

(10వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz